ప్రజాశక్తి

శనివారం 1 ఏప్రిల్ 2023 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



కృష్ణాజిల్లా పొట్టిపాడు టోల్‌గేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, పార్టీ శ్రేణులు

టోల్ ఛార్జీల పెంపుపై కన్నెర్ర

పొట్టిపాడు టోల్‌గేట్ వద్ద సిపిఎం ధర్నా

ప్రజాశక్తి - గన్నవరం : టోల్ చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం పొట్టిపాడు టోల్గేట్ వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం ధర్నా నిర్వహించారు. సిపిఎం శ్రేణులు పార్టీ పతాకాలు, టోల్ చార్జీలకు వ్యతిరేకంగా ముద్రించిన బ్యానర్లను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. చార్జీల పెంపనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సిపిఎం నిరసనను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా నేతలు తమ నిరసనను కొనసాగించారు. ఈధర్నాలో సిపిఎం కష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత టోల్‌చార్జీల పేరుతో వేల కోట్ల (మిగతా 6లో)

పిఎం కిసాన్‌కు రైతులు దూరం

- ఇకెవైసి నమోదులో కష్టాలు
- 77 శాతం మంది మాత్రమే నమోదు
- ఇంకా 35 వేల మంది పెండింగ్
- ముగిసిన గడువు





మచిలీపట్నంలోని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో, చెట్ల కింద ప్రత్యేక డ్రైవ్‌లో నిమగ్నమైన వీఎఒలు (పైన, కింద)

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

రైతులకు అరకొరగా ఇస్తున్న పిఎం కిసాన్ యోజన పథకాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం సంక్లిష్టం చేస్తోంది. ఇప్పటికే వైఎస్ఆర్ రైతు భరోసా పథకంతో పోలిస్తే వేలాది మంది రైతులు పిఎం కిసాన్‌కు దూరమయ్యారు. తాజాగా 14వ విడత పిఎం కిసాన్ యోజనకు సంబంధించి ఈ కెవైసి శుక్రవారం ముగిసింది. జిల్లాలో అర్హులైన వారిలో 76 శాతం మంది మాత్రమే ఈకెవైసి చేయించుకోగలిగారు. 24 శాతం మంది చేయించుకోలేకపోయారు.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో విత్తనాలు, ఎరువుల ధరలు, ట్రాక్టర్ కిరాయిలు బాగా పెరిగిపోయాయి. వ్యవసాయం గిట్టుబాటు కాక, పంటల సాగుకు పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక రైతులు అప్పుల పాలవుతున్నారు. ఈనేపథ్యంలో రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా కింద రాష్ట్ర ప్రభుత్వ ఇస్తున్న రూ.7,500, పీఎం కిసాన్ యోజన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.6 వేలతో రైతులు కొంతమేర ఊరట పొందుతున్నారు. మొదట్లో రైతు భరోసా జమ అవుతున్న రైతుల్లో అత్యధిక మంది పిఎం కిసాన్ యోజన ద్వారా లబ్ధి పొందారు. అయితే ఆతర్వాత వివిధ కారణాలను సాకుగా చూపి కేంద్రం అత్యధిక మంది రైతులను ఈ పథకానికి దూరం చేసింది. కృష్ణాజిల్లాలో మొత్తం లక్షా 51 వేల మందికి వైఎస్ఆర్ రైతు భరోసా పథకం అందుతోంది. కానీ పిఎం కిసాన్ యోజనకు లక్షా 33 వేల మందిని మాత్రమే అర్హులుగా గుర్తించారు. భూమిపై యజామాన్య హక్కులు కలిగి ఉండాలని, ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే వర్తింప చేస్తామనే మెలికలు పెట్టి 18 వేల మంది పిఎం కిసాన్ లబ్ధిదారుల సంఖ్యను తగ్గించివేశారు. దీనికితోడు ప్రతి ఏటా ఈకెవైసి చేయించడమూ రైతులకు సమస్యగా మారింది. సాంకేతిక పరిజ్ఞానంపై (మిగతా 6లో)

విమానాశ్రయంలో 'డిజి యాత్ర' సేవలు ప్రారంభం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి - గన్నవరం : విజయవాడ (గన్నవరం) అంతర్జాతీయ విమానాశ్రయంలో డిజిటల్ తనిఖీల్లో భాగంగా ఏర్పాటు చేసిన 'డీజీ యాత్ర' యాప్ సేవలను రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. మంత్రి పెద్దిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సేవలను ప్రారంభించారు. మానవ ప్రమేయం లేకుండా విమానాశ్రయాల్లో వేగంగా తనిఖీ పూర్తిచేసేందుకు ఏర్పాటు చేసిన ఈ యాప్ ఉపయోగాలను విమానాశ్రయ డైరెక్టర్ ఎమ్.లక్ష్మీకాం తరెడ్డి వివరించారు. ఆండ్రాయిడ్ బేస్డ్ 'డీజీ యాత్రా' బీటా వెర్షన్ మొబైల్ అప్లికేషన్ సేవలు విమానాశ్రయంలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చినట్లు (మిగతా 6లో)

ఖరీఫ్ ధాన్యం సేకరణ నిలిపేయండి

- ఆర్‌బికెలకు జిల్లా అధికారుల ఆదేశాలు
- 6.10 లక్షల టన్నులు సేకరణ
- ఇంకా కుప్పలు, ఆఫ్‌లైన్లోనే 50 వేల టన్నులు



ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

జిల్లాలో ఖరీఫ్ ధాన్యం సేకరణను ప్రభుత్వం నిలిపివేసింది. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను నిలిపివేయాలని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజితాసింగ్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మిల్లులకు ఆఫ్‌లైన్లో ధాన్యం రవాణా చేయవద్దని సూచించారు.

మొత్తం 6.10 లక్షల టన్నుల సేకరణ

గత ఏడాది డిసెంబర్ మొదటి వారం నుండి రైతు భరోసా కేంద్రాల (మిగతా 6లో)





3న 'పెరుగుతున్న మోడీ నియంతృత్వం - ప్రజాస్వామ్యానికి ప్రమాదం'పై సభ

హాజరుకానున్న పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి, బి.వి.రాఘవులు

ప్రజాశక్తి - విజయవాడ : 'పెరుగుతున్న మోడీ నియంతృత్వం – ప్రజాస్వామ్యానికి ప్రమాదం' అన్న అంశంపై ఏప్రిల్ 3వ తేదీ సాయంత్రం 6 గంటలకు సభ జరుగుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ రాఘవయ్య పార్కు సమీపంలోని ఎంబి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో జరిగే ఈ సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి, బి.వి.రాఘవులు ప్రసంగిస్తారని తెలిపారు. సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నాటక రంగానికి పూర్వ వైభవం

- వి.శ్రీనివాసరావు ఆకాంక్ష
- 20వ జాతీయ నాటక పోటీలు ప్రారంభం






సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వి శ్రీనివాసరావు, తమ్మారెడ్డి భరద్వాజ తదితరులు; తమ్మారెడ్డి భరద్వాజకు పురస్కారం అందజేస్తున్న వి శ్రీనివాసరావు (పక్కన)

ప్రజాశక్తి- చిలకలూరిపేట/యడ్లపాడు (పల్నాడు జిల్లా)

అంతరించిపోతున్న నాటక రంగానికి పూర్వవైభవం కల్పించాల్సిన బాధ్యత కవులు, కళాకారులు, అభ్యుదయవాదులపై ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. పల్నాడు జిల్లా యడ్లపాడులో పుచ్చలపల్లి సుందరయ్య 20వ జాతీయ స్థాయి నాటిక పోటీలు శుక్రవారం సుందరయ్య కళా ప్రాంగణం, ఎం.వి.చౌదరి కళా వేదికలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు పోపూరి సుబ్బారావు, పురస్కార గ్రహీత తమ్మారెడ్డి భరద్వాజ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఖమ్మం క్యూర్ హాస్పటల్ ఎండి డాక్టర్ పోపూరి రవి మారుతి తదితరులు పూలమాల వేసి (మిగతా 6లో)



రంజాన్ వేళలు

వారం		వేళలు
శనివారం	ఇఫ్తార్	6.39
ఆదివారం	సహరి	4.53

పేట 'బార్' ఎన్నికల్లో కాంతారావు గెలుపు



ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఎన్నికలలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అన్నేపాగ కాంతారావు, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా మెట్టెల వీరాంజనేయులు గెలుపొందారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి అన్నేపాగ కాంతారావు అన్నేపాక సుందర్ రావు లు పోటీ పడ్డారు. మొత్తం 69 ఓట్లు గాను 68 ఓట్లు పోలయ్యాయి. వీటిలో బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా అన్నేపాగ సుందరావుపై అన్నేపాగ కాంతారావు 10 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కాంతారావుకు 39 ఓట్లు రాగా, సుందరావుకు 29 ఓట్లు వచ్చాయి. జనరల్ సెక్రెటరీ పదవికి మెట్టెల వీరాంజనేయులు, యలమంచి నాగ రాజేంద్రప్రసాద్ లు పోటీ పడగా వీరిలో వీరాంజనేయులుకు 44 ఓట్లు రాగా, నాగ రాజేంద్రప్రసాద్ కు 24 ఓట్లు వచ్చాయి. 20 ఓట్ల మెజార్టీతో వీరాంజనేయులు జనరల్ సెక్రెటరీగా గెలుపొందారు. ఈ సందర్భంగా గెలుపొందిన కాంతారావు, వీరాంజనేయులు మాట్లాడుతూ ఈ గెలుపుతో తమకు బాధ్యత పెరిగిందని, న్యాయవాదుల సమస్యలు పరిష్కరించుటకు కషి చేస్తామని తెలిపారు. బార్ అసోసియేషన్ ఎన్నికలకు ఎలక్షన్ ఆఫీసర్లుగా కొల్లి మార్షల్ స్టాలిన్, జి వెంకటేశ్వర్లు, కె శ్రీనివాసరావు లు వ్యవహరించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు జనరల్ సెక్రెటరీ కాంతారావు, మెట్టెల వీరాంజనేయులుకు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది అభినందనలు తెలిపారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ఉదయభాను స్వగృహంలో శుక్రవారం మండలంలోని తిరుమలగిరి దేవస్థానంలో ఏప్రిల్ 5వ తేదీ నుండి 10వ తేదీ వరకు జరగనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసన సభ్యులు సామినేని ఉదయభాను ఆవిష్కరించారు. ఆలయ చైర్మన్ పసుపులేటి రాధా సుబ్రహ్మణ్యం మరియు పాలకవర్గ సభ్యులు, దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్ దాసరి వర ప్రసాద్ పాల్గొన్నారు.

ఉరివేసుకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఉరివేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధి బండిపాలెం గ్రామంలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం బండిపాలెం గ్రామానికి చెందిన కొమెర హనుమంతరావు (32) గత నెల 30 శ్రీరామనవమి రోజు గ్రామంలో జరిగిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని తన ఇంటికి వెళ్లినట్లు చెప్పి శనివారం ఉదయం 6.30 గంటల సమయంలో ఇంట్లో ఉరేసుకొని మతి చెందాడు. కొంతకాలంగా హనుమంతరావుకు, అతని భార్యకు గొడవలు కావడం వల్ల భార్య తన పుట్టిల్లు అయిన మునగాలపల్లికి వెళ్ళింది. దీంతో హనుమంతరావు జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని చనిపో యినట్లుగా మృతుని తమ్ముడు పొన్నం రాజు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిలకల్లు ఎఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.

'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ : పేద, మధ్య తరగతి ప్రజల జీవన శైలిలో మార్పు రావడం, ఆర్థికంగా బలోపేతం కావడమే నిజమైన అభివద్ధి అని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. శుక్రవారం 63 వ డివిజన్ 278 వ వార్డు సచివాలయ పరిధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మతో కలిసి ఆయన పాల్గొన్నారు. పాత రాజీవ్ నగర్లో విస్తతంగా పర్యటించి 260 గడపలను సందర్శించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంతకం చేసిన కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థ ద్వారా జగనన్న ప్రభుత్వం అందిస్తోన్న విప్లవాత్మకమైన సేవలకు దేశం మొత్తం అభినందిస్తోందన్నారు. డీఈ గురునాథం, సీడీఓ జగదీశ్వరి, డివిజన్ కోఆర్డినేటర్ పసుపులేటి యేసు, గణేష్ పాల్గొన్నారు.

పౌర సరఫరాల గిడ్డంగిలో తనిఖీ

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మార్కెట్ యార్డు లో గల పౌరసరఫరాల శాఖ గిడ్డంగిని శుక్రవారం స్థానిక తహశీల్దార్ వి రాజకుమారి తనిఖీ చేశారు. ఆర్థిక సంవత్సరాంతపు తనిఖీ లో బాగంగా సిబ్బంది తో కలిసి ఆమె గోడౌన్ లో స్టాక్ ను తనిఖీ చేసి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరాంతపు మార్చి నెలకు సంబంధించిన పిడిఎస్ బియ్యం కందిపప్పు పంచదార మరియు ఇతర సరుకులు ఏవిధంగా సప్లై చేశారు... అలాగే భౌతికంగా గోడౌన్ లో ఉన్న సరుకులు వివరాల రికార్డులను పరిశీలించామ న్నారు. ఈ తనిఖీలో వీఆర్వో శ్రీలక్ష్మి వీఆర్ఏ రాము, అరుణ తదితరులు పాల్గొన్నారు

ఎల్‌బిఆర్‌సిఇ అధ్యాపకుడికి పిహెచ్‌డి ప్రదానం



ప్రజాశక్తి మైలవరం : మైలవరం లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో అధ్యాపకులుగా పని చేస్తున్న పి దీపక్ రాజుకు పిహెచ్డి ప్రదాన మైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె అప్పారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రోనౌట్ -బేస్డ్ పవర్ అల్లకేషన్ స్ట్రాటెజిస్ ఇన్ మైక్రోగ్రిడ్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు ఈ అవార్డు ప్రదానమైనట్లు ఆయన తెలిపారు. ఈ పరిశోధన విద్యుత్ వధా ని తగ్గించే ప్రయత్నం, వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి ఈ పరిశోధన పనిచేస్తుందన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రెసిడెంట్ జి శ్రీనివాస్ రెడ్డి, బి శ్రీనివాస్ రావు, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు.

టెన్త్ పరీక్షా కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలోని పదవ తరగతి పరీక్ష ఇన్విజిలేటర్లుగా ఎంపికైన ఉపాధ్యాయులు ఒకటవ తేదీ న ఆయా సెంటర్లలో రిపోర్ట్ చేయాలని గంపలగూడెం మండల విద్యాశాఖ అధికారి బి సోమశేఖర్ నాయక్ తెలిపారు. శుక్రవారంనాడు మండలంలోని అయిదు సెంటర్లను ఆయన సాధారణ తనిఖీ చేసి వస్తువులను పరిశీలించారు. గంపలగూడెం ప్రభుత్వఉన్నత పాఠశాల, శ్రీ గాయత్రి తోటమాల, ఊట్కూరు జిల్లా పరిషత్ పాఠశాల, ఊటుకూరు సిద్ధార్థ విద్యాలయం, సంజోస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ తోటమూల సెంట్రల్ గా కొనసాగుతున్నట్లు తెలిపారు. మండలంలో మొత్తం833 మంది రెగ్యులర్ విద్యార్థులు, 97 మంది ప్రైవేట్ విద్యార్థులు రాస్తుండగా 50 మంది లీడర్లుగా ఎంపికైనట్లు నాయక్ వివరించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు నాయకులు తెలిపారు.

కాంగ్రెస్ నిరసన

ప్రజాశక్తి-నందిగామ : ఎఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీపై లోకసభలో అనర్హత ప్రకటించటాన్ని నిరసిస్తూ శుక్రవారం నందిగామలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయము నుండి గాంధీ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ మంద వజ్రయ్య జిల్లా ఉపాధ్యక్షులు కర్ల శ్యామ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడి ఆర్థిక కుంభకోణాలు పార్లమెంటు సాక్షిగా రాహుల్ గాంధీ లేవనెత్తినందుకు అనర్హత వేటుకు గురి చేశారని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పెసరవెల్లి శ్యామ్ బాబు ,నందిగామ టౌన్ ప్రెసిడెంట్ కామా శ్రీను, గింజుపల్లి అనిల్, కనకపుడి వెంకటేశ్వరరావు, వేల్పుల శ్రీహరి, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకారం

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండల ఇంచార్జ్ ఎంపిడిఓగా బివిఎల్‌వి శేషగిరావు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం పనిచేస్తున్న బి.భార్గవి ట్రైనింగ్ నిమిత్తం వెళ్తున్నందునా ఈవోపిఆర్‌డిగా ఉన్న బి.ఎల్.వి.శేషగిరి రావు ఎంపిడిగా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. ఎంపిపి చెన్ను ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

ధాన్యం డబ్బులు రాక
రైతులు అప్పుల పాలు : టిడిపి

ప్రజాశక్తి -తిరువూరు : వైసిపి పాలనలో రైతులు దివాలా తీస్తున్నారని, కొనుగోలు కేంద్రాల్లో ధా న్యం అమ్మిన రైతులకు నేటి వరకు డబ్బులు రాని దుస్థితి ఏర్పడిందని టిడిపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ ఆవేదన వ్యక్తంచేశారు. టిడిపి నియోజక వర్గ కార్యాలయంలో దొడ్డా లక్ష్మణరావు అధ్యక్షతన తెలుగు రైతుసంఘం సమావేశం జరిగింది. వ్యవసాయ పంపుసెంట్లకు స్మా ర్ట్ మీటర్లు పెట్టాటానికి ప్రభుత్వం చేసే ప్రయత్నాలు తిప్పికొట్టాలని, అందుకు ఉద్యమం చేపట్టాలని స్వామిదాస్‌తో పాటు జిల్లా నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ శావల దేవదత్తు పిలుపునిచ్చా రు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకు లు తాళ్ళూరి రామారావు, గద్దె వెంక టేశ్వరరావు, బొమ్మసాని మహేష్, బొద్దుకోళ్ల ప్రేమరాజు, పుల్లయ్య చౌదరి, రాజవరపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.


'పది'లో నూరుశాతం ఫలితాల సాధనే లక్ష్యం



ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పదో తరగతిలో నూరుశాతం ఫలితాల సాధనే లక్ష్యంగా మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో గల పంగనామాల లక్ష్మయ్య వెంకట రామ నరసమ్మ స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులు మొత్తం 71 మంది ఉన్నారు. వీరిలో ఇంగ్లీష్ మీడియం 42 మంది విద్యార్థులు, తెలుగు మీడియం 29 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో బాలురు 33 బాలికలు, 38 మంది విద్యార్థులు గలరు. ఉదయం 8 గంటల 15 నిమిషాల నుండి 9 గంటల15 నిమిషాల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల 30 నిమిషాల వరకు ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. స్టడీ అవర్స్ లో విద్యార్థులకు ఎటువంటి సందేహాలు ఉన్న వాటిని ఉపాధ్యాయులు దగ్గరుండి నివత్తి చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కషి చేస్తున్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించాలని పట్టుదలతో ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఉప్మా, గుగ్గిళ్ళు విద్యార్థులకు అల్పాహారంగా సాయంత్రం పూట ఇస్తున్నారు. అంతేకాకుండా వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్, సైన్స్ వంటి సబ్జెక్టులపై పట్టు సాధించేలా తర్ఫీదునిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కషి చేస్తున్నారు.



పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాం
రవీంద్రనాయక్. మండల విద్యాశాఖ అధికారి



జగ్గయ్యపేట మండలంలో మొత్తం 1632 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారు. మొత్తం 10 సెంట ర్లలో పదో తరగతి పరీక్షలు నిర్వహి స్తున్నామన్నారు. ఆయా పాఠశా లలోని మౌలిక వసతులు, లైట్లు, ఫ్యాన్లు, మరు గుదొడ్లు, టేబుల్స్ వంటి సౌకర్యాలు విద్యార్థులకు కల్పించామన్నారు. ఇప్పటికే పదో తరగతి ప్రశ్నాపత్రాలు పోలీస్ స్టేషన్ లో భద్రపరిచామని, పరీక్షలు గట్టి బందోబస్తు నడుమ పగడ్బందీగా ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహిస్తామన్నారు.

స్టడీ అవర్లు ఉపయోగపడుతున్నాయి
గజ్జల త్రినయన, పదో తరగతి విద్యార్థిని




పాఠశాలలో నిర్వ హించే స్టడీ అవర్స్ ఎంతో ఉపయోగ పడుతున్నాయి. 550 మార్కులు పైన వచ్చేలా కషి చేస్తున్నా. ఉపాధ్యా యులు ఎప్పటికప్పుడు తమకు మంచి శిక్షణ ఇస్తూ ఎటువంటి సందేహం వచ్చిన వాటిని అప్పటికప్పుడే ఆయా సబ్జెక్టులు ఉపాధ్యాయులు నివృత్తి చేస్తున్నారు. పదో తరగతి పూర్తయిన తర్వాత ఇంటర్మీడియట్లో ఎంపీసీ గ్రూప్ తీసుకుని మంచి ఇంజనీర్ అవుతా.

'స్ఫూర్తి' స్టడీ మెటీరియల్ ఉపయోగపడుతోంది
యలమందల సునీల్, పదో తరగతి విద్యార్థి



ఉపాధ్యాయుల కషి ఫలితంగా తాను 570 మార్కులు వచ్చేలా గోల్ పెట్టుకున్నాను. పాఠశాలలో నిర్వహిస్తున్న స్టడీ అవర్స్ లలో మ్యాథ మెటిక్స్, సైన్స్ ఇంగ్లీష్ వంటి సబ్జెక్టులలో మంచి మార్కులు వచ్చేలా ప్రయత్నిస్తున్నాం. ప్రభుత్వం ఇచ్చినటువంటి స్టడీ మెటీరియల్ స్ఫూర్తి ఎంతో ఉపయోగకరంగా ఉంటోంది. ప్రీవియస్ పేపర్లు మోడల్ పేపర్లు ఇచ్చి ఉపాధ్యాయులు చదివిస్తున్నారని, ఎలా రాస్తే మంచి మార్కులు వస్తాయి అనే విషయాలను తమకు వివరిస్తూ మంచి మార్కులు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి
ఎం.రమణ. పాఠశాల ప్రధానోపాధ్యాయులు



తమ పాఠశాలలో విద్యా ర్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రయత్నం చేస్తున్నామని, ఎప్పటికప్పుడు వెనకబడిన విద్యార్థులు యెడల ప్రత్యేక దృష్టి సారించి వారు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కషి చేస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి ఏఏ సబ్జెక్టులలో వెనుక పడి ఉన్నారో తెలుసు కొని ఆయా విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ ఫలితాలు వచ్చేలా కషి చేస్తున్నామని తెలిపారు. ఉదయం సాయంత్రం ప్రత్యేకంగా స్టడీ అవర్స్ ఏర్పాటు చేసి విద్యార్థులను చదివిస్తున్నాం.విద్యార్థులు వారికి పౌష్టికాహారం అందించేందుకు గాను ప్రభుత్వం సరఫరా చేసే గుగ్గిళ్ళు, ఉప్మాను అందిస్తున్నామన్నారు.

ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ ప్రారంభం



ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ ప్రారంభిస్తున్న ఎస్పి

ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్ : చిన్న చిన్న మనస్పర్థలు కారణంగా భార్యాభర్తల బంధం విచ్ఛిన్నం కాకూడదని జిల్లా ఎస్పీ పి జాషువా అన్నారు. వివిధ రంగాల్లో అనుభవజ్ఞులైన 12 మందితో స్థానిక దిశ పోలీసుస్టేషన్లో ఏర్పాటు చేసిన ఫామిలీ కౌన్సిలింగ్ సెంటరును శుక్రవారం జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల మనస్పర్థలతో పిల్లల బంగారు భవిష్యత్తు చిదిమేయొద్దని సూచించారు. భార్యాభర్తల మనుసుల్లో నాటుకున్న చిన్న చిన్న అనుమానాలు నివృత్తి చేసేందుకు కుటుంబ పెద్దల సలహా, పోలీసు సలహా తీసుకోక విడిపోతున్నారని అన్నారు. విభేదాలు తారస్థాయికి చేరుకొని, పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయటం, విడాకుల కోసం కోర్టుల చుట్టూ తిరగడం, విడిపోయి వ్యక్తిగతంగా జీవించడం వంటి కారణాలతో పిల్లల జీవితం అంధకారంగా మారుస్తుందని గుర్తించాలన్నారు. ఇలా జరుగుతున్న వీటిని నివారించి భార్యాభర్తల మధ్య నెలకొన్న పరిస్థితులను చక్కబెట్టేందుకు వీలుగా కౌన్సిలింగ్ సెంటర్లో మానసిక వైద్య నిపుణులు, సలహాదారులు, లీగల్ అడ్వైజర్స్ ఉంటారన్నారు. విభేదాలతో పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తే కూర్చోబెట్టి చక్కటి కౌన్సిలింగ్ ఇచ్చి వారి మధ్య ఉన్న గొడవలను రాజీ చేసి ప్రశాంతమైన జీవితాన్ని ఎంజాయ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దీంతో కుటుంబ బంధాలను బలపరచడమే కాక, నేరస్తులుగా మారుతున్న యువతను కూడా సన్మార్గంలో నడిపేందుకు వీలు కుదురుతుందని ఎస్పీ తెలిపారు. అనంతరం దిశ మహిళా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్ వెంకట రామాంజనేయులు, డీఎస్పీలు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

నేటి నుండి కొత్త లైవ్ ట్రాకింగ్ సిస్టం అమలు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ఏపియస్ఆర్టిసి బస్సులలో కొత్త లైవ్ ట్రాకింగ్ సిస్టంను శనివారం నుండి అమలులోకి వస్తుందని బందరు బస్సు డిపో మేనేజర్ టి పెద్దిరాజు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చాలా కాలంగా లైవ్ బస్సు ట్రాకింగ్ సిస్టంను అవలంభిస్తున్న విషయం విదితమే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత లైవ్ బస్సు ట్రాకింగ్ సిస్టం కాంట్రాక్టు కాలపరిమితి మార్చ్ 31తో ముగుస్తుందన్నారు. కొత్త ప్రాజెక్ట్ యుటిఎస్ అమలులో భాగంగా క్రొత్త లైవ్ బస్సు ట్రాకింగ్ సిస్టంను ఏప్రిల్ 1వ తేదీ నుండి అందుబాటులోకి వస్తుందని చెప్పారు. కాగా ఇప్పటికే ఏపిఎస్ఆర్టీసి లైవ్ ట్రాకింగ్ యాప్ ఉపయోగిస్తున్న ప్రయాణికులు తమ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, ఐఒఎస్ స్టోర్ నుండి అప్డేట్ చేసుకోవాలన్నారు. అప్డేట్ చేయని పక్షంలో లైవ్ ట్రాకింగ్ యాప్ పనిచేయదన్నారు.

నావికాదళంలో ఉపాధి అవకాశాలపై అవగాహన



ప్రజాశక్తి -మచిలీపట్నం రూరల్ : భారత నావి కాద ళంలో ఉపాధి అవకాశాలపై శుక్రవారం కృష్ణా యూనివర్సిటీ విద్యార్థులకు భారతీయ నావిక దళ అధికారి లెఫ్టినెంట్ కమాండర్ భట్టాచార్య నేతృత్వంలో అధికారుల బృందం ఏనావికాదళంలో ఎలా చేరాలిలి అని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కృష్ణా విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.రామ్మోహన్‌రావు ని మర్యాద పూర్వకంగా కలుసుకుని మోమెంటొను అందజేశారు. భారత దేశ సముద్ర వారసత్వ సంపద, సముద్ర చరిత్ర పునరుద్ధరణ గురించి అవగాహన కల్పించడం ద్వారా దేశ పౌరులను నావికాదళంలో చేరేలా నావికాదళ అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం అగ్నివీర్ ఎంపిక ప్రక్రియ, తీరప్రాంతాన్ని ఎలా పరిశుభ్రంగా ఉంచుకోవాలో వివరించారు. నేవీలో చేరాలని ఆకాంక్షించే విద్యార్థినులు వివిధ వర్గాల నుండి భారత నౌకాదళంలో చేరడం హర్షణీయం అని విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ ఎన్.సి.సి ఆఫీసర్ లెఫ్టినెంట్ డా. డి.రామశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం ఎన్.సి.సి విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

'గడపగడపకూ మనప్రభుత్వం'



సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి -పెదపారుపూడి : మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామం లోని సమస్యలు చాలా వరకు పరిష్కారం దొరుకుతున్నా యని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోనే బీసీ ఏరియాలో ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ వైస్ ఎంపీపీలు పనుగు మాట రజిని, వెలగల పద్మ, పిఏసిఎస్ అధ్యక్షుడు తుమ్మల కోటేశ్వరరావు, పామర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చీకటి వరప్రసాద్, చేబ్రోలు సుజాత పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ఆరు నెలల జైలు శిక్ష

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలంలో సూరంపల్లి ఏరియాలో ట్రాక్టర్ దొంగిలించిన కేసులో, గన్నవరం కరెంట్ ఆఫీస్ వద్ద బడ్డీలో చోరబడిన కేసులో నిందితుడైన దేరంగుల రాంబాబుకు ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తూ 12ఎం ఎం కోర్టు న్యాయమూర్తి శిరీష శుక్రవారం తీర్పు చెప్పారు. పై రెండు ఫిర్యాదులు పై దర్యాప్తు చేసిన గన్నవరం పోలీసులు ముద్దాయిని అరెస్ట్ చేసి, కోర్ట నందు హాజరు పరచగా న్యాయమూర్తి ఒక్కో నేరానికి 3 నెలల జైలు శిక్ష విధించారు. రాంబాబు దొంగతనాలు చేయడం వత్తిగా పెట్టుకుని అవకాశం దొరికినప్పుడల్లా చోరీలకు పాల్పడుతున్నట్లుగా పోలీసు రికార్డుల్లో పేర్కొన్నారు.



సాయం అందిస్తున్న దృశ్యం

సహాయ ఫౌండేషన్‌కు సాయం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) :సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదవాడికి ఆహారం అందచేసే కార్యక్రమానికి కృష్ణాజిల్లా కలెక్టర్ రంజిత్ బాషా సూచనల ప్రకారం శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు సహాయ ఫౌండేషన్‌కు 25 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని డిఆర్‌ఓ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతినెల జిల్లా అధికారులు తమ జీతంలో కొంత మొత్తాన్ని 'పేదవాడి ఆకలి తీర్చాలి' అన్న కలెక్టర్ పిలుపుమేరకు జిల్లా అధికారులు 25,000 రూపాయలు సహాయ ఫౌండేషన్ కి అందించినట్లు తెలిపారు. అనేక వందల సేవా కార్యక్రమాలు చేసిన సహాయ ఫౌండేషన్ ద్వారా ప్రతిరోజు 25 మందికి ఉచితంగా భోజనం అందించడానికి జిల్లా అధికారుల సహకారం ఉంటుందని ఆయన తెలియజేశారు. సహాయ ఫౌండేషన్ లీగల్ సెల్ చైర్మన్ లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ భారతదేశంలో ఏజిల్లాలో లేని విధంగా కృష్ణాజిల్లా అధికారులు పేదవాడి ఆకలి తీర్చడానికి ముందుకు రావడం ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ఫౌండేషన్ మచిలీపట్నం కో ఆర్డినేటర్ స్టార్ కాలేజీ అధ్యాపకులు అయ్యప్ప స్వామి, రౌతుల ప్రసాదు, సాయి ఉన్నారు.

మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ

ప్రజాశక్తి- గన్నవరం : వాసవ్య మహిళా మండలి, హెచ్ సి ఎల్ భాగస్వామ్యంతో దావాజీగూడెం ఎంపీపీ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో మహిళలకు కుట్టుమిషన్లను శుక్రవారం అందించారు. గన్నవరం సిఐ కనకారావు, వాసవ్య మహిళా మండలి సెక్రటరీ రష్మీ అల్లాపురం పంచాయతీ ప్రెసిడెంట్ అయిన వెంకన్న బాబు, మహిళా మిత్ర సభ్యులైన రామారావు, గిరిజారాణి, సుబ్బారావు తదితరులు హాజరయ్యారు.

కృష్ణా వర్సిటీలో అకడమిక్ సెనెట్ భేటీ



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా యూనివర్సిటీలో అకడమిక్ సెనేట్ సమావేశం శుక్రవారం జరిగింది. యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ కే.రామమోహన రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అకడమిక్ సెనేట్ సభ్యులు 50 మంది పైగా పాల్గొని పలు నిర్ణయాలు తీసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో, విపత్కర పరిస్థితుల్లో విద్యార్థులను ఆదుకునే విధంగా కెఆర్ యూ హెల్త్ కేర్ సపోర్ట్ ఫండ్ ఏర్పాటు, క్రీడలను, సంస్కృతిని ప్రోత్సహించే విధంగా స్పోర్ట్స్ పాలసీను రూపొందించుటకు నిర్ణయం, ఎన్‌సిసి, ఎన్. ఎస్.ఎస్ విభాగాల పటిష్టతకు నిర్ణయం, డిజిటల్ లైబ్రరీను పటిష్టపరిచే విధంగా కృష్ణా యూనివర్సిటీ డిజిటల్ సెంట్రల్ లైబ్రరీను అనుబంధ కళాశాలల డిజిటల్ లైబ్రరీలతో అనుసంధానం చేసి కె. ఆర్. యూ. లైబ్రరీ కన్సార్టియం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. అలాగే విద్య, క్రీడలు, సాంస్కృతిక, పరిశోధన రంగాల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను, అధ్యాపకులను ప్రోత్సాహం చుటకు ప్రతి సంవత్సరం అప్రిసియేషన్ మీట్ ఏర్పాటుకు కూడా నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామిరెడ్డి, అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ వై. కె. సుందర కృష్ణ , వివిధ విభాగాల అధ్యాపకులు ఇతర అకడమిక్ సెనేట్ సభ్యులు పాల్గొన్నారు.



ఎస్‌సి, ఎస్‌టి చట్టాలపై అవగాహన అవసరం : ఎంపిడిఒ

ప్రజాశక్తి-గన్నవరం(ఉంగుటూరు): సమాజంలో అంటరాని తనాన్ని రూపుమాపాలని ఎండిఒ జి.ఎస్.వి శేషగిరిరావు పిలుపునిచ్చారు. పౌర హక్కుల పరిరక్షణదినోత్సవాన్ని (సివిల్ రైట్స్ డే) పురస్కరించుకుని ఉంగుటూరు మండలం కొయ్యగూరపాడు ఎస్‌సి కాలనీ లో పౌర హక్కులపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన హక్కులను వినియోగించుకోవడంతో పాటు ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టాలపై అవగాహన కలిగి యుండాలని సూచించారు. నిమ్న జాతుల వారిని కించపరిచినట్లు మాట్లాడితే చట్ట ప్రకారం శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్,గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ మాధవి, రెవిన్యూ అధికారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకపత్రాలు అందజేత

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రజా రవాణాశాఖ ఆధ్వర్యంలోని ఏపిఎస్ ఆర్టీసిలో పనిచేసి మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు అర్హత మేరకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శుక్రవారం కలెక్టర్ బంగ్లాలో కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నియామక పత్రాలు అందుకున్న వారిని అభినందించి, కష్టపడి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. వివిధ సచివాలయాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, వీఆర్వో, మహిళా పోలీస్ తదితర కేడర్లలో వారి అర్హతల మేరకు నియామకాలు చేశారు. డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.





పరీక్షల ఏర్పాట్లుపై సమీక్షిస్తున్న అధికారులు

ఎపిపిఎస్‌సి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : డిఆర్‌ఒ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ఏప్రిల్ నెల 2, 4వ తేదీలలో జరగనున్న ఏపీపీఎస్సీ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ఆయన తన ఛాంబర్ లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ కృష్ణా జిల్లాలోని పెనమలూరు పరీక్ష కేంద్రంలో ఏప్రిల్ 2వ తేదీ (ఆదివారం) ఆయుర్వేద, హెూమియోపతి, యునాని వైద్యాధికారులు, అధ్యాపకులు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు (ఆయుర్వేద హెూమియోపతి ఆయుష్ విభాగాలకు సంబంధించి) మెడికల్ ఆఫీసర్ పోటీ పరీక్షకు 699 మంది అభ్యర్థులు ఆన్లైన్ పరీక్షకు పోటీ పడుతున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల 30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒక షిఫ్ట్ అలాగే మధ్యాహ్నం 2 గంటల 30 నుంచి 5 గంటల వరకు రెండవ షిఫ్టులో ఆన్లైన్ పరీక్ష జరుగుతుందని డిఆర్ఓ తెలిపారు. అలాగే, ఏపీ రెవెన్యూ శాఖలో 670 జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్(గ్రూప్ 4) ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఈ ప్రధాన పరీక్షను ఏప్రిల్ 4న నిర్వహించనున్నారని. రెండు షిఫ్టుల్లో జరిపే కంప్యూటర్ పరీక్షకు జిల్లాలో 770 మంది అభ్యర్థులు అర్హత సాధించారని తెలిపారు. కృష్ణాజిల్లా పెనమలూరు మండలం కానూరు గ్రామంలో 100 అడుగుల రోడ్డులో గల వైజయంతి భవన్ లో ఏప్రిల్ 4 వ తేదీ ఉదయం 9 గంటల 30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒక షిఫ్ట్ అలాగే మధ్యాహ్నం 2 గంటల 30 నుంచి 5 గంటల వరకు రెండవ షిఫ్టులో ఆన్లైన్ పరీక్ష జరుగుతుందని డిఆర్ఓ తెలిపారు. పరీక్ష సమయానికి మించి ఒక నిమిషం ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను ఎవరిని పరీక్ష హాల్లోకి అనుమతించమన్నారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరపు నుంచి సెక్షన్ ఆఫీసర్లు ఎం. ఆరోగ్యరాణి, జె. జయంతి, లయజన్ ఆఫీసర్లు తాహిసిల్దార్ హరినాథ్ పాల్గొన్నారు.

మొదటి ర్యాంక్ లక్ష్యంగా విధులు నిర్వర్తించాలి : మేయర్

ప్రజాశక్తి-విజయవాడ: స్వచ్ఛ సర్వేక్షణ్-23లో జాతీయ స్థాయిలో మొదటి ర్యాంక్ లక్ష్యంగా అధికారులు, ఉద్యోగులు, కార్మికులు విధులు



నిర్వర్తించాల్సిన కర్తవ్యం ఉందని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. స్థానిక తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో స్వచ్ఛోత్సవ్ మషాల్ మార్చ్ మహాసభ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్-23లో దేశ స్థాయిలో ఉత్తమ ర్యాంక్ సాధించడానికి ప్రజారోగ్య విభాగం అధికారులు, ఇతర విభాగాల అధికారులు, ఉద్యోగులందరూ కలిసికట్టుగా పని చేయాల్సి ఉందన్నారు. వ్యర్థాలను నాలుగు రకములుగా విభజించి, సేకరించు పద్ధతిని అలవరుచుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం నగరంలోని 12 ఉత్తమ మహిళా కార్మికులను, ఆరుగురు హోం కంపోస్టింగ్ చేస్తున్న మహిళలను గుర్తించి ప్రశంసాపత్రాలతో అభినందించారు. అనంతరం మూడు సర్కిల్స్ పరిధిలో ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించారు.

పకడ్బందీగా ఎపిపిఎస్‌సి పరీక్షలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఏప్రిల్ ఒకటి నుండి మూడవ తేదీవరకు నిర్వహించే ఎపిపిఎస్‌సి పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్ కుమార్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో శుక్రవారం ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ పరీక్షకు 1259 మంది అభ్యర్థులు హాజరుకానున్నారన్నారు. పరీక్షలను నగరంలోని కండ్రిక ఎన్జీవోస్ కాలనీలోని ఐఓఎన్ డిజిటల్ జోన్, ఐడిజెడ్ విజయదుర్గా కంప్యూటర్స్ కేంద్రంలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఆన్లైన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండు షిఫ్ట్ లుగా జరిగే ఈ పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకు, మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష కావడంతో ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ సదుపాయానికి అంతరాయం కలగకుండా చూడాలన్నారు.

లాజిస్టిక్ డోర్ పికప్, డెలివరీ బుకింగ్ సదుపాయం

ప్రజాశక్తి-విజయవాడ: ఎపిఎస్ఆర్‌టిసి కల్పిస్తున్న షిప్‌మన్‌త్రా ఆన్‌లైన్ బుకింగ్ పోర్టల్ ద్వారా ఎపిఎస్ఆర్‌టిసి లాజిస్టిక్స్‌లో డోర్ పికప్ అండ్ డెలివరీ బుకింగ్ సదుపాయాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా ప్రజారవాణాఅధికార ఎంవై దానం కోరారు. ఈమేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...50 కిలోల వరకు ఉన్న పార్శిల్ 20 కిలోమీటర్ల పరిధి వరకు విజయవాడ నుంచి విశాఖపట్నానికి, విశాఖపట్నం నుంచి విజయవాడకు ప్రయోగాత్మకంగా ఉగాది నాడు ప్రారంభించినట్లు జిల్లా ప్రజారవాణాధికారి తెలిపారు. ఆన్‌లైన్ బుకింగ్‌పోర్టల్‌తో అనుసంధానం ద్వారా డోర్ పికప్, డోర్ డెలివరి సదుపాయం ఆర్‌టిసి కల్పిస్తుందన్నారు.

విద్యార్థులకు దంత పరీక్షలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యార్థులు చిన్నప్పటి నుండి దంతాలు పరిరక్షించు కోవాలని, అప్పుడే ఎలాంటి వ్యాధులు రావని 59వ డివిజన్ కార్పొరేటర్ షాహినా సుల్తానా అన్నారు. శుక్రవారం ఎమ్.కే.బెగ్ మునిసిపల్ కార్పొరేషన్ ఎలిమెంటరీ స్కూల్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో 380 మంది విద్యార్థులకు ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాహినా ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు టూత్‌పేస్ట్,బ్రష్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఇమామ్ బాషా, డాక్టర్ ప్రియ, డాక్టర్ దివ్య శ్రీ, డాక్టర్ నేహా, రెడ్ క్రాస్ సొసైటీ కో- ఆర్డినేటర్ ఎమ్.ప్రభాకరరావు పాల్గొన్నారు.

గంపలగూడెంలో వర్షం

ప్రజాశక్తి-గంపలగూడెం: గంపలగూడెంలో శుక్రవారం మధ్యాహ్నం



పడిన అకాల వర్షంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. కల్లాల్లో కోసి ఉన్న మిర్చి తడిసిపోవడంతో దిగాలు పడ్డారు. పట్టాలు కప్పుకునే వేసులుబాటు కూడా లేకుండా ఒక్కసారిగా కారు మబ్బులు పట్టి గాలి దుమ్ము రావడంతో ఇబ్బంది పడ్డారు. రోడ్ల వెంట చెట్లు విరిగాయి. పలుచోట్ల విద్యుత్తుకు అంతరాయం ఏర్పడింది.



మాట్లాడుతున్న ఎ.వి.నాగేశ్వరరావు



బిసెంట్ రోడ్డులో ర్యాలీ



వత్సవాయిలో...

బిజెపి విధానాలతో ప్రజలపై భారాలు

- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు
- చలో ఢిల్లీని జయప్రదం చేయాలని బైక్‌ర్యాలీలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తోన్న విధానాలు కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్నాయని, దీని వల్ల ప్రజలపై భారాలు పెరుగుతున్నాయని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి. నాగేశ్వరరావు తెలిపారు. ఏప్రిల్ 5వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ భవానీపురం చర్చి సెంటర్ నుండి ప్రారంభమై సితార, సొరంగం, చిట్టినగర్, గొల్లపాలెంగట్టు, పంజా సెంటర్, తారాపేట మీదుగా సామారంగ్ చౌక్ వరకు కొనసాగింది. ర్యాలీని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు కె.వెంకటరమణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల ఆస్తులతో నిర్మించబడిన ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేటుపరం చేస్తూ ప్రజల ఉపాధికి గండి కొడుతున్నారన్నార. కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోన్న బిజెపికి వ్యతిరేకంగా ఏప్రిల్ 5వ తేదీన జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నారాయణ, వెంకట్రావు, సూరిబాబు, సుబ్బారెడ్డి, దాసు, సత్యబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ:** సిఐటియు నాయకులు బందర్ రోడ్డు, బీసెంట్‌రోడ్డు, ఏలూరు రోడ్డు తదితర ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎంవి సుధాకర్, సిఐటియు నాయకులు ఎం బాబూరావు, వై సుబ్బారావు, ఎంవి రమణ, టి ప్రభుదాస్, జి కొండ, హాకర్స్ యూనియన్ నాయకులు కృష్ణ, బి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నందిగామ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. నందిగామ సీఐటీయూ కార్యాలయం దగ్గర నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణ పురవీధుల్లో తిరుగుతూ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె.గోపాల్, సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిం, వల్లూరు రవి శేఖర్, కరి వెంకటేశ్వరరావు, ఎం.శీనివాసరావు, వేల్పుల ఏసోబు, లాజరు, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గోపి నాయక్, ఎస్ కె.హస్సన్ తదితరులు పాల్గొన్నారు. గ్యాస్ ఏజెన్సీ కార్మికులకు సిఐటియు నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ వర్కర్ సీనియర్ అధ్యక్షులు దుర్గారావు, కార్యదర్శి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు ముసలి ఇస్సాకు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వత్సవాయి:** మండలంలోని పోలంపల్లి గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తమ్మినేని రమేష్, రైతు సంఘం మండల కార్యదర్శి తమ్మినేని రాంబాబు, సిఐటియు మండల కార్యదర్శి బి.రాము, కోటేశ్వరరావు వెంకటేశ్వర్లు, వెంకటి, పుల్లయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-రెడ్డిగూడెం:** రెడ్డిగూడెం అమర్ భవన్‌లో పోస్టర్ ఆవిష్కరించారు. కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్, రైతు సంఘం మండల నాయకులు ఉయ్యూరు కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి, ఎలక్ట్రికల్ వర్కర్ తాళ్లడ నాగరాజు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

సిపికి 11 ఫిర్యాదులు

ప్రజాశక్తి-విజయవాడ: ఆయా సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల పరిష్కారానికి ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్‌హెచ్‌ఒలు దృష్టి సారించి, వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా ఆదేశించారు. 'డయల్ యువర్ పోలీసు కమిషనర్' కార్యక్రమం శుక్రవారం జరిగింది. దీనికి ప్రజల వద్ద నుంచి 11 ఫిర్యాదులు అందాయి. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమానికి సిపికి ప్రజలు ఫోన్ ద్వారా వారి సమస్యలను వివరించారు. దీనిపై పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలతో, ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలు చట్టపరిధిలో పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

లారీ యజమానుల ఆందోళన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఎన్‌టిటిపియస్‌లో బూడిద తోలకంలో లోకల్ లారీ ఓనర్స్‌కు అన్యాయం జరుగుతుందని లోకల్ లారీ ఓనర్స్‌కు న్యాయం



చేకూర్చాలని కోరుతూ కొండపల్లి ఎన్‌టిటిపియస్ గేట్ ఎదుట డాక్టర్ ఎన్‌టిటిపియస్ టిప్పర్స్ లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టుప్రక్కల గ్రామాలు అయిన తుమ్మలపాలెం గుంటుపల్లి ఇబ్రహీంపట్నం కొండపల్లి జూపూడి మూలపాడు మరియు కిలేశపురంనకు చెందిన స్థానిక వినియోగదారులకు స్థానికతను ఆధారంగా ధృవీకరించు పత్రములు చూసిన వారికి ప్రాధాన్యత ఇచ్చి రోజుకు ఒకొక్క లారీకి సమయ లభ్యతను బట్టి 3 ట్రిప్పుల చొప్పున 3 లారీలకు లోడింగ్ ఇస్తామంటూ లోకల్ ఓనరులను ప్రోత్సహించి లారీలను కొన్న తరువాత ఇప్పుడు వారానికి 1 ట్రిప్పు ఇచ్చి లోకల్ లారీ ఓనర్స్‌కు యాజమాన్యం అన్యాయం చేస్తుందని ఆరోపిస్తున్నారు. బూడిద తోలకం మీద ఆధారపడి లారీలు కొనుగోలు చేసినట్లు యాజమాన్యం న్యాయం చేయాలని కోరారు.



గణాంక శాఖ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

ఎన్‌టిటిపియస్‌లో రోజుకి నాలుగుసార్లు బయోమెట్రిక్ వేయాలంటూ ఎపి జెన్‌కో ఎండి శ్రీధర్ ఇచ్చిన ఆర్డర్స్‌ను పునపరిశీలించాలని కోరుతూ ఎన్‌టిటిపియస్ గణాంక శాఖ ఉద్యోగులు శుక్రవారం గణాంక శాఖ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గణాంక శాఖ ఉద్యోగులు మాట్లాడుతూ ఇలాంటి నిర్ణయాలను వెంటనే ఉపసహరించుకోవాలని వారు కోరారు. ఎపిజెన్‌కో ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు మీద మార్చి 21న ఇచ్చిన ఆదేశాలను నిలిపివేయాలని ప్రస్తుత విధానాన్ని కొనసాగించేలా ఎపి జెన్‌కో టాప్ మేనేజ్‌మెంట్‌తో చర్చించాలని కోరారు.

మాదక ద్రవ్యాల కట్టడికి ప్రత్యేక నిఘా : సిపి

ప్రజాశక్తి-విజయవాడ: మాదక ద్రవ్యాల రవాణా వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆసాంఘీక శక్తులపై కేసులు నమోదు చేసి నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా తెలిపారు. నషా ముక్తి భారత్ అభియాన్‌లో భాగంగా మాదక ద్రవ్యాల నివారణకు చేపట్టిన చర్యలపై శుక్రవారం నగర పోలీస్ కమీషనర్ కాంతిరాణా టాటా, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాల నివారణ అమ్మకం వినియోగదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత మూడు నెలలుగా గంజాయి మత్తుపదార్థాల వినియోగంపై దృష్టి పెట్టామన్నారు. విజయవాడ పరిధిలోని గంజాయి వినియోగానికి హాట్‌స్పాట్‌లుగా గుర్తించిన క్రీస్తురాజుపురం, గంగిరెద్దులదిబ్బ, కెఎల్‌రావు నగర్, రైల్వే యార్డ్, వాంబేకాలనీ, కృష్ణలంక దోభిఘాట్, భవానిఘాట్, కనకదుర్గవారధి, ఇబ్రహీంపట్నం, సీతానగరం తదితర ప్రాంతాలలో మాదక ద్రవ్యాల వినియోగించే ప్రాంతాలలో తనిఖీలను ముమ్మరం



చేశామన్నారు. గంజాయి అమ్మకం నిర్వహించే వారిపై కఠిన చర్యలు నమోదు చేయాలని ఆదేశించామన్నారు. మాదక ద్రవ్యాల వినియోగించే వారిపై గత మూడు మాసాలలో 69 కేసులు నమోదు చేసి 159 మందిని ఆరెస్ట్ చేయడం జరిగిందన్నారు. 8 మంది గంజాయి సరఫరా దారులను అదుపులోకి తీసుకుని వారిపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ అదితి సింగ్, డిసిపి విశాల్ గున్నీ, జిల్లా వికలాంగుల సంక్షేమ అధికారి రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి ఖర్చులు అందజేత

ప్రజాశక్తి-గంపలగూడెం

మండలంలోని గోసవీడు గ్రామానికి చెందిన గద్దల భూషణం కొంతకాలంగా కేన్సర్‌తో బాధపడుతూ శుక్రవారం మృతిచెందాడు. వైఎస్ఆర్ బీమా పథకంలో భాగంగా మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు కుటుంబానికి అందజేసినట్లు ఆ గ్రామ సచివాలయ కార్యదర్శి కొంగల అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందిమల్ల ప్రశాంత్‌కుమార్, ఉప సర్పంచ్ కె వెంకటరత్నం, తలపురెడ్డి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్య సేవలే లక్ష్యం

కపిలేశ్వరపురం పిహెచ్‌సి వైద్యులు బాలాజీ

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్రంలోని ప్రజలందరికీ మెరుగైన, నాణ్యమైన వైద్య, ఆరోగ్య సేవలు అందింటమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బాలాజీ అన్నారు. పమిడిముక్కల మండలంలోని కృష్ణాపురం పంచాయతీ పరిధిలోని నారాయణపురంలో శుక్రవారంనాడు ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలాజీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఇంటింటికీ వైద్యం అందజేయటమే ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమ



ముఖ్యఉద్దేశ్యమన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఇంటింటికి వైద్యం కార్యక్రమంలో భాగంగా బీపీ, షుగర్ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తారన్నారు. నిరంతరం వివిధ రకాల సర్వేలు చేయటం ద్వారా రోగుల వివరాలను తెలుసుకుని ఆరోగ్య సేవలు అందరికీ అందుబాటులో ఉండేలా కృషిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్, ఎంఎల్‌హెచ్ మనీషా, విజయలక్ష్మి, సంపత్, వైద్య సిబ్బంది సుబ్బారావు, దేవకమలం సుమలత, జ్యోతి, మహాలక్ష్మి అంగన్వాడీ సిబ్బంది వీర కుమారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-పెదపారుపూడి

గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పెద పారుపూడి హైస్కూల్‌లో కొత్తపల్లి మధుబాబు మల్లికా సహకారంతో 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు నారాయణరెడ్డి, ట్రెజరర్ లక్ష్మీనారాయణరెడ్డి జాయింట్



సెక్రటరీ శివ, సిహెచ్.అజయ్ కుమార్, మెట్రో శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి, మాజీ డిప్యూటీ గవర్నర్ వీరశేఖర్, మహిళా వాకర్స్ అధ్యక్షురాలు రమ్యా రెడ్డి, మహిళా వాకర్స్ సభ్యులు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ సోదరుల బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-గుడివాడ

ప్రపంచ శాంతిని కోరుతూ స్థానిక ఏలూరురోడ్డులోని మౌంట్ కార్మెల మాత దేవాలయం(ఆర్‌సిఎం) విచారణ పరిధిలోని సుమారు 50 మంది దీక్షాపరులు గుడివాడ నుండి ఏలూరు సమీపంలోని హోలిలాండ్‌లోని దైవ సేవకుడు ఫాదర్ సిల్వియో పాస్కాలి సమాధి వద్దకు బైక్‌లతో ర్యాలీగా వచ్చారు. శుక్రవారం స్థానిక ఏలూరురోడ్డులోని ఆర్‌సిఎం దేవాలయం వద్ద విచారణ గురువు ఫాదర్ గుజ్జుల మైఖేల్, సహయగురువు ఫాదర్ రవికాంత్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫ్యారిస్ కమిటీ సభ్యులు, దీక్షాపరులు పాల్గొన్నారు.





ఆర్‌సిఎం చర్చి అభివృద్ధికి వంశీ రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-గన్నవరం

బడుగు వర్గాల వ్యక్తిగత అభ్యున్నతికే కాదు.. వారు ఎంతో ప్రేమతో..నమ్మకంతో.. ఇష్టపడి ఆరాధన చేయడానికి వెళ్తున్న దేవుని పవిత్ర స్థలమైన చర్చిల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు గన్నవరం ఎమ్మెల్యే వంశీ చేస్తున్న కృషి అనిర్వచనీయమని బాపులపాడు పిఎసిఎస్ అధ్యక్షులు యర్రంశెట్టి రామాంజనేయులు అన్నారు. బొమ్ములూరు గ్రామంలో ఆర్‌సిఎంచర్చి అభివృద్ధికి ఎమ్మెల్యే వంశీ ఇచ్చిన రూ.లక్ష సొమ్మును శుక్రవారం చర్చి నిర్వాహకులకు గన్నవరం ఎమ్మెల్యే కార్యాలయంలో యర్రంశెట్టి చేతుల మీదుగా నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొమ్ములూరుకు చెందిన దైవజనులు, గ్రామ బడుగు వర్గాల పెద్దలు, క్రిస్టియన్ సోదరులు అడిగినంతనే సహృదయంతో స్పందించి చర్చిల అభివృద్ధికి సొంత నిధులు లక్షలాది రూపాయలు ఇచ్చినట్టు చెప్పారు. ఆర్సీఎం చర్చి పెద్దలు, చర్చి సభ్యులు డాక్టర్ వంశీ చేయూత అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బొమ్మలూరు గ్రామ అభివృద్ధికి, అడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎప్పుడూ సహాయం చేయడానికి తాను ముందు ఉంటానని ఎమ్మెల్యే వంశీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఎఎంసి సభ్యులు గండేపూడి రాణి, గ్రామ పార్టీ నాయకులు ముసునూరి కృష్ణారావు, గండేపూడి వీరయ్య, కుందేటి రాంబాబు, పచ్చిగళ్ళ యోహాను, పచ్చిగళ్ళ బర్నబాస్, పచ్చిగళ్ళ రంగారావు, కోలంటి శౌరి, పైడిముక్కల ఆశీర్వాదం, గాలంకి వినయ్, పచ్చిగళ్ళ శ్రీనివాస రావు, కోలంటి రమేష్, గ్రామస్తులు ఆలయ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

108 మందికి స్టేషనరీ వస్తువుల వితరణ

గన్నవరం (హనుమాన్ జంక్షన్) : బాపులపాడు మండలం వీరవల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతికి చెందిన 108 మంది విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని పరీక్ష అట్టలు, స్టేషనరీ వస్తువులను యునైటెడ్ ఫ్రెండ్స్ ఆర్గనైజషన్ టీం సభ్యులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.నిర్మల మాట్లాడుతూ పాఠశాల పూర్వవిద్యార్థులు, యుఎఫ్ఒ టీం సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలకు అధ్యక్షుడు భాగ్యరాజు, టీం సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఆర్.అశోక్ కుమార్ మాట్లాడుతూ యుఎఫ్ఒ టీం సభ్యులు పాఠశాల పూర్వ విద్యార్థులైన శ్రీను, వేణు, వినయ్, భార్గవ్ షణ్ముఖ, శంకర్, కోటి, మహీంద్రా, వలి, రోహిత్, మహేష్ మంచి క్రీడాకారులన్నారు. వీరందరితో భాగ్యరాజు ఒక టీం ఏర్పాటు చేసి దాతలు, మిత్రుల సహకారంతో గత కరోనా సమయంలో కొన్ని వేల మందికి, వలస కార్మికులకు ఆహారం, నిత్యావసర సరుకులు, దుస్తులు, మెడిసిన్స్ అందచేస్తూ యువతకు ఆదర్శంగా నిలిచారు. యూఎఫ్ఒ అధ్యక్షులు బొల్లెద్దు భాగ్యరాజు మాట్లాడుతూ పదోతరగతిలో ఉత్తమ మార్కులు సాధిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చునన్నారు. ప్రధానోపాధ్యాయురాలు పి.నిర్మల, ఫిజికల్ డైరెక్టర్ ఆర్.అశోక్ కుమార్, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ రమణ గోపాల్, సీనియర్ ఉపాధ్యాయులు ఏడుకొండలు, కృష్ణారావు, అనిత శ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మోకాళ్లపై నిలబడి టిడిపి నిరసన

గుడివాడ : ధనియాల పేట న్యూ కాలనీకి వెళ్లే మెయిన్ రోడ్డుకు కనీసం



మరమ్మతులైనా చేయాలని కోరుతూ టిడిపి ఆధ్వర్యంలో అధ్వానంగా ఉన్న రోడ్డుపై నాయకులు మోకాళ్ళపై నిలచి విన్నూతంగా నిరసన తెలిపారు. టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు మాట్లాడుతూ ధనియాలపేట న్యూకాలనీకి వెళ్లే మెయిన్‌రోడ్డు అధ్వానంగా ఉందనీ, ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి త్వరతిగతిన ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోకవరపు సునీల్, ఆకునూరి కనకాంబరం, వార్డు అధ్యక్షుడు మజ్జాడ నాగరాజు, నాగేశ్వరావు, రెడ్డి అప్పారావు, రామాదేని వేణుబాబు, సుబ్రహ్మణ్యం, షౌకత్ జానీ, నీరుడు సురేష్, బుజ్జి, కాలనీ, మహిళలు, తదితరుల పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ' పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడివాడ

ప్రధాని మోదీ ఆదానినీ బహిరంగంగా సమర్థిస్తున్నాడని సిఐటియు డివిజన్ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి విమర్శించారు. గుడివాడలోని సిఐటియు కార్యాలయంలో శుక్రవారం చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మురాల రాజేష్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. రైతుకి రెట్టింపు ఆదాయం వచ్చే విధంగా తన పరిపాలన సాగిస్తానని చెప్పి నేడు కనీస గిట్టుబాటు ధర కూడా లేకుండా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుండడాన్ని తప్పు పట్టారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి పి.రజిని, సిఐటియు నాయకులు బొంతు వెంకటేశ్వరరావు, టిజి ప్రకాష్, హఫీజా తదితరులు పాల్గొన్నారు.



గన్నవరం 'బార్' అధ్యక్షులుగా వెంకయ్య

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా తిరివిధి వెంకయ్య ఎన్నికయ్యారు. శుక్రవారం అసోసియేషన్‌కు ఎన్నికలు జరిగాయి.



అధ్యక్ష పదవికి వెంకయ్య, గారపాటి రవి పోటీపడగా రెండు ఓట్ల మెజార్టీతో వెంకయ్య గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా దాసరి భాగ్య లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా జాస్తి తాతారావు, జాయింట్ సెక్రటరీగా ఎల్. భగీరధి, కోశాధికారిగా టి.వెంకట్రావు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి సీనియర్ న్యాయవాదులు అనుమోలు వెంకటేశ్వరరావు, శీలం వెంకట సాంబశివరావు, ఈడే వాసుదేవరావు అభినందనలు తెలిపారు. అదేవిధంగా గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మడుపల్లి బాలకృష్ణమూర్తి, కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి సాంబశివరావు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకయ్యకు అభినందనలు తెలిపారు.

చిరుధాన్యాల్లో అన్ని రకాల పోషకాలు

పామర్రు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వి.వాణి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

చిరుధాన్యాల్లో అన్ని రకాల పోషకాలు ఉంటాయని



పామర్రు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వి.వాణి అన్నారు. పోషణ పక్వాడా కార్యక్రమాలను ఐసిడిఎస్ పామర్రు ప్రాజెక్ట్ పరిధిలోని అంగలూరు, కట్టవాని చెరువు, చిత్రం, మామిడి కోళ్ల, వెణుతురుమిల్లి గ్రామాల్లో శుక్రవారం నిర్వహించారు. వి.వాణి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగి ఆహారాన్ని ఎలా తయారు చేసుకోవాలో వివరించారు. చిరుధాన్యాల ప్రాముఖ్యతపై గర్భవతులు, బాలింతలు, తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు బి.భూలక్ష్మి, కె.రావమ్మ, కె.విశుత్రం, బి.భాగ్యలక్ష్మి, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ విజేత తిరివీధి ప్రజ్వల్

ప్రజాశక్తి-గన్నవరం

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి తిరివీధి ప్రజ్వల్ ఈ విద్యాసంవత్సరంలో ఎన్ఎంఎంఎస్‌కు సెలెక్ట్ కావటం జరిగిందని హెచ్ఎం రవీంద్ర భవాని తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఈ సందర్భంగా తర్ఫీదునిచ్చిన ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థి తిరివీధి ప్రజ్వల్‌ని ఉపాధ్యాయ బృందం అభినందించారు.





ఫొటో ఫినా ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : హైదరబాద్‌లో జరిగే ఫొటో ఫినా ఎక్స్‌పో పోస్టర్‌ను శుక్రవారం ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ కాంతి రానా టాటా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఫోటోగ్రాఫిక్స్ సొసైటీ అధ్యక్షులు షేక్ సలీం, ఆంధ్రజ్యోతి సీనియర్ ఫొటో జర్నలిస్ట్ ఆనంద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపి కాంతి రాణా మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఫోటోగ్రాఫర్ల వద్దకు టెక్నాలజీ తీసుకురావడం అభినందనీయమన్నారు.

నేడు విశాఖ ఉక్కు పరిరక్షణ వేదిక ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ : విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ నిరసిస్తూ జరుగుతున్న ఉద్యమం ఏప్రిల్ 1వ తేదీ నాటికి రెండేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో శనివారం ఉదయం 10.30 గంటలకు విజయవాడ లెనిన్ సెంటర్లో ధర్నా నిర్వహించనున్నట్లు విశాఖ ఉక్కు పరిరక్షణ వేదిక ఒక ప్రకటనలో తెలిపింది. విశాఖపట్నంలో మానవహారాలు, రాస్తారోకోలు, వివిధ రూపాలలో ఆందోళనలు జరుగుతున్నాయని, వాటికి మద్దతుగా ఈ ధర్నా నిర్వహించనున్నామని తెలిపింది.

పదిలో మెరుగైన ఫలితాలకు

ప్రత్యేక చర్యలు

సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లో స్టడీ అవర్లు
ఇంగ్లీషు, లెక్కలు, సైన్స్ సబ్జెక్టులకు ట్యూషన్లు
మానసిక ఒత్తి తగ్గింపునకు మోటివేషన్ క్లాసులు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సంక్షేమ శాఖల పరిధిలోని గురుకులాలు, వసతి గృహాల్లో ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు గురుకులాలు, వసతి గృహాలకు చెందిన 1166 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో 6 గిరిజన గురుకులాలు, ఒక ఆశ్రమ పాఠశాల ఉన్నాయి. కొండపల్లి, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట, విస్సన్నపేట, కొండపర్వలో ఉన్న వీటిలో సుమారు 233 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. బిసి గురుకులాలు, వసతి గృహాలకు చెందిన 197 మం పరీక్షలకు హాజరు కానున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో కొండపల్లి, వత్సవాయిలో బిసి గురుకుల పాఠశాలలున్నాయి. మైలవరం, తిరువూరు, రెడ్డిగూడెం, నందిగామ, జొన్నలగడ్డ, పెనుగంచిప్రోలు, చందర్లపాడు, పరిటాల, పెండ్యాల తదితర ప్రాంతాల్లో 11 వసతి గృహాలు ఉన్నాయి. కుంటుముక్కల, కృష్ణారావుపాలెం, జగ్గయ్యపేట, తిరువూరు, నందిగామ, నర్సాపురం, రంగాపురం ప్రాంతాల్లో ఏడు ఎస్‌సి గురుకుల పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 546 మంది ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నారు. జిల్లాలో 13 ఎస్‌సి వసతి గృహాలు ఉన్నాయి. వీటిల్లో ఐదు బాలికలు, ఎనిమిది బాలుర హాస్టళ్లు ఉన్నాయి. వీటిల నుండి 190 మంది పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నారు. వీరిలో 118 మంది బాలికలు కాగా, మిలిగిన 72 మంది బాలురు.

స్టడీ అవర్లు



ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో స్టడీ అవర్లు నిర్వహిస్తున్నారు. కష్టమైన లెక్కలు, ఇంగ్లీషు, సైన్స్ వంటి సబ్జెక్టులపై ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. గురుకులాల్లో ఉపాధ్యాయులు, వసతి గృహాల్లో వార్డెన్లు, ట్యూషన్ మాస్టర్లు ఈ బాధ్యతలు చూస్తున్నారు. వీటి నిమిత్తం వంతుల వారీగా ఉపాధ్యాయులు డ్యూటీలు మారుతుంటారు. ప్రతి రోజూ ఇద్దరు తప్పనిసరిగా హాజరవుతూ విద్యార్థులను చదివించడంలో శ్రద్ధ తీసుకుంటున్నారు. చదువుకునే సమయాల్లో విద్యార్థులకు ఆయా సబ్జెక్టులకు సంబంధించిన సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తున్నారు. హాస్టళ్లలో నెలకు ఒక్కో సబ్జెక్టుకు రూ.1500 చెల్లిస్తూ ఇంగ్లీషు, లెక్కలు, సైన్స్‌లకు ట్యూషన్లు నిర్వహిస్తున్నారు.

స్నాక్స్ ఏర్పాటు

చదువుకునే సమయంలో అలసటకు గురికాకుండా ప్రత్యేకంగా స్నాక్స్ కూడా ఏర్పాటు చేశారు. టీతోపాటు పాలు, కాఫీలు కూడా సరఫరా చేస్తున్నారు. ప్రతి విద్యార్థికీ స్ఫూర్తి స్టడీ మెటీరియల్‌ను అందించారు. అంతేకాకుండా అనిమిక్ నివారణకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు చెబుతున్నారు. ఐరన్ ఫోలిక్ మాత్రలు అందిస్తున్నారు. రాగి మాల్ట్ కూడా అందిస్తున్నారు. తాటి బెల్లం అందించేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు.

మోటివేషన్ తరగతులు

పరీక్షల పట్ల విద్యార్థుల్లో భయం, ఆందోళలను తగ్గించడంపై కూడా దృష్టి సారించారు. ప్రత్యేకించి మోటివేషన్ తరగతులు కూడా నిర్వహించారు. జిల్లా అధికారులు కూడా విద్యార్థులతో ముచ్చటిస్తూ మానసిక ఒత్తిడిని తగ్గించే కార్యక్రమాలు చేపట్టారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బస్సులు, ఆటోలు ఏర్పాటు చేయనున్నారు. ఈ దఫా 80 శాతం ఉత్తీర్ణత రావచ్చని అంచనా వేస్తున్నారు. పాఠశాలల్లో ఉండే ఎఎన్ఎంల ఆధ్వర్యంలో పరీక్షల సమయాల్లో అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు.

నోటీసు
మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో
ఐ.పి.నెం.3/2022

(రుణదాతలు)
బిట్వీన్:-
చాగంటి వెంకట రెడ్డి వగైరాలు ...పిటీషనర్లు
మరియు
దొడ్డా వెంకట నాగేశ్వరరావు వగైరాలు...రెస్పాండెంట్లు
1వ రెస్పాండెంటు - రుణగ్రస్థుడు
దొడ్డా వెంకట నాగేశ్వరరావు, తండ్రి అప్పారావు, హిందూ, వ్యాపారం,డోరు నెం. 16-170/1, శివాలయం ఎదురు బజారు, నందిగామ పట్టణం & మండలం, NTR జిల్లా -521185.

పై నెంబరులోని పిటీషనర్లు 1వ రెస్పాండెంటును దివాలా కోరుగా ప్రకటించవలసినదిగా కోరుచూ పై నెంబరు పిటీషన్ ను పై కోర్టు వారి ఎదుట దాఖలు చేయగా, 1వ రెస్పాండెంటు హాజరు నిమిత్తము ది. 4-04-2023వ తేది ఉదయం గం.10.30.ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై తెలుపుకొనవచ్చును.లేని యెడల పరోక్ష మందు తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి అనుమతిన//
కె.వి.సుబ్బారావు, పిటీషనర్ల తరపు న్యాయవాది, నందిగామ,ఎన్టీఆర్ జిల్లా.సెల్ నెం. 9440014934.

వేలం ప్రకటన
మహారాజశ్రీ నూజివీడు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
ఇ.పి.నెం. 33/2016
ఇన్ ఓ.యస్.నెం. 251/2014

బిట్వీన్:
కర్నాటి హరిప్రసాద్‌రెడ్డి **...డి. హెచ్. ఆర్**
మరియు
సిరికొండ రామయ్య **...జె.డి. ఆర్**

పైన తెలిపిన దావాలో పైన తెలిపిన కోర్టు వారిచే షెడ్యూలు ఆస్థి **ది.28-04-2023వ తేదీన పైన తెలిపిన కోర్టులో బహిరంగ వేలము జరుపబడును.** కావున వేలములో పాల్గొనదలచిన వారు పైన తెలిపిన కోర్టులో ది.28-04-2023వ తేదీన ఉదయం గం।। 10:30 ని।।లకు హాజరు కావలెను.

షెడ్యూలు: తిరువూరు మండలం, తిరువూరు సబ్ రిజిస్ట్రీ ఇలాకాలోని మునుకుళ్ళ గ్రామములోని ఆర్.ఎస్.నెం. 213/4బిలో య.0-50 సెంట్లు భూమికి హద్దులు: ***తూర్పు:*** వేమిరెడ్డి కృష్ణారెడ్డి. ***దక్షణం:*** సిరికొండ నానయ్య. ***పడమర:*** రోడ్డు. ***ఉత్తరం:*** బొగ్గుల సీతమ్మ

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఎ.రమాకుమారి
నూజివీడు, డి. హెచ్.ఆర్ తరపు న్యాయవాది,
31-3-2023. నూజివీడు.

IN THE HON'BLE COURT OF II ADDL. SENIOR CIVIL JUDGE:VIJAYAWADA
I.P.NO.52/2019

Between :
Nagalla Satyanarayana ......Petitioner
And
Rallapalli Chakdradhara Rao and others ......Respondents

To,
R1, Rallapalli Chakradhara Rao, S/o Dilip Kumar, Door.No. 41-2-60, Old Post office Road, Vijayawada-13.

The above named Petitioner filed the above petition against you and others to adjudicate the 1 st Respondent as an insolvent and for other reliefs and the said petition was posted to 11-04-2023 for your appearance. You have to attend at 10-30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above petition will be decided setting you exparte.

(By Order of the Court)
Ch.Ajay Kumar,
Advocate,
Suryaraopet,Vijayawada-2.
Vijayawada,
Dt. 30-03-2023.

మొదటి పేజీ తరువాయి

పిఎం కిసాన్‌కు రైతులు దూరం

అవగాహన లేకపోవడం, మీసేవా, ఆర్‌బికెలకు వెళ్ళిన సమయంలో సాంకేతిక సమస్యలతో ఈకెవైసి నమోదు కాకపోవడం తదితర కారణాలతో పిఎం కిసాన్ యోజన పథకానికి రైతులు దూరమవుతున్నారు. 14వ విడతకు సంబంధించి మొత్తం 1.33 లక్షల మంది ఈకెవైసి చేయించుకోవాల్సి ఉండగా, గడువు ముగిసే సమయానికి 98,800 మంది అంటే 76 శాతం మంది మాత్రమే ఈకెవైసిని చేయించుకోగలిగారు. ఇంకా 35 వేల మంది ఈకెవైసి చేయించుకోవాల్సి ఉంది. దీని ప్రాతిపదికనే పిఎం కిసాన్ యోజన అందిస్తే వైఎస్సార్ రైతు భరోసాతో పోలిస్తే 52 వేల మంది పిఎం కిసాన్‌కు దూరం కానున్నారు.

చివరి రోజు స్పెషల్ డ్రైవ్

కేంద్ర ప్రభుత్వం 2019లో ఈపథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఆ తర్వాత ఎరువులు, ఇతరత్రా సబ్సిడీల్లో కోత పెట్టి వాటి ధరలను పెంచుతూ ఏడాదికి మూడు సార్లు చొప్పున మొత్తం 13 విడతలుగా అన్నదాతలకు పిఎం కిసాన్ అందించింది. విడతకు రూ.2 వేల చొప్పున ఏడాదికి మూడుసార్లు రూ.6 వేలను అన్నదాతల ఖాతాల్లో కేంద్రం జమచేస్తోంది. పీఎం కిసాన్ లబ్ధి పొందాలంటే ఆధార్ అథెంటికేషన్ ఉన్న రైతులు తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకుంటేనే పథకం తాలూకా సొమ్ము వారి ఖాతాల్లో జమ అవుతుందని కేంద్రం ప్రకటించింది. ఈ నేపథ్యంలో జిల్లాలో ఈకెవైసి నమోదు శాతం తక్కువగా ఉండటంతో వ్యవసాయశాఖ అధికారులు శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నమోదు తక్కువగా ఉన్న 100 గ్రామాల్లోని వ్యవసాయ సహాయకులు (విఎఓ)లను మచిలీపట్నంలోని వ్యవసాయ శాఖ జిల్లా కార్యాలయానికి పిలిచారు. ఈ కెవైసి నమోదుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గురువారం వరకు 76 శాతం నమోదుకాగా, స్పెషల్ డ్రైవ్‌లో మరో ఒకశాతం నమోదు పెరిగినా ఇంకా అర్హులైన వారిలోనూ 23 శాతం మంది పథకానికి దూరం అయ్యే పరిస్థితి ఉంది. ఇటువంటి సాంకేతిక కారణాలను సాకుగా చూపి ప్రతిఏడాది పీఎం కిసాన్ అందుకుంటున్న వారి సంఖ్యను కేంద్రం కుదిస్తూ పోతోంది.

ఈ కెవైసికి స్పెషల్ డ్రైవ్,
ఎం.విజయభారతి, జిల్లా వ్యవసాయ అధికారి

పిఎం కిసాన్ యోజన పథకానికి ఈ కెవైసి జిల్లాలో 76 శాతం నమోదైంది. ఈకెవైసి వెనుకబడి ఉన్న 100 గ్రామాలకు సంబంధించిన వివోఎలను జిల్లా కార్యాలయానికి పిలిచాం. శుక్రవారం స్పెషల్ డ్రైవ్ ద్వారా ఈ కెవైసి చేయించాం.

టోల్ ఛార్జీల పెంపుపై కన్నెర్ర

రూపాయలు వసూలు చేసినట్లు చెప్పారు. శనివారం నుంచి మరో 10 శాతం అదనంగా టోల్ ఛార్జీలు పెంచుతున్నారని అన్నారు. ఈ నిర్ణయించడం దారుణమన్నారు. ఇప్పటికే పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడంతోపాటు రోడ్డు వేసి టోల్ చేసి పేరుతో భారాలు వేశారని తెలిపారు. టోల్‌గేట్ అంటే గతంలో దానికి అయ్యే ఖర్చు మొత్తం టోల్‌చార్జీల పేరుతో వసూలు చేసే వారిని, ఆ నగదు మొత్తం వచ్చిన తర్వాత రద్దు చేసే వారిని తెలిపారు. ఈ కాలంలో చూస్తే ప్రతి 40 కిలోమీటర్లకు ఒక టోల్‌గేట్ పెట్టి వాహన చోదకులను దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. ఇది రవాణా రంగంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రధాని మోదీ దేశంలో కార్పొరేట్ సంస్థలను పెంచి పోషించడానికి పన్నుల భారాలు వేస్తోందన్నారు. ఈ భారాలకు వ్యతిరేకంగా ప్రజలంతా పెద్దఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా రోడ్డు నిర్మాణానికైన ఖర్చు మొత్తం వసూలైన ప్రాంతాల్లో టోల్ గేట్లను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, టీవీ లక్ష్మణస్వామి, కళ్లం వెంకటేశ్వరరావు, బేతా శ్రీనివాసరావు, బడుగు మరియదాసు, వెంకటేశ్వరరావు, అబ్దుల్ భారీ తదితరులు పాల్గొన్నారు.

విమానాశ్రయంలో 'డిజి యాత్ర' సేవలు ప్రారంభం

చెప్పారు. ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ ఆధారంగా ప్యాసింజర్ ప్రాసెసింగ్ సిస్టమ్ జరుగుతుందన్నారు. ఈ సదుపాయం వల్ల ప్రయాణికులు వేగంగా చెకిన్ కావచ్చన్నారు. ఇందుకుగాను ముందుగా ప్రయాణీకులు 'డీజీ యాత్ర' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. వినియోగదారులు తమ ఆధార్ నెంబర్ ద్వారా యాప్‌లో రిజిస్టర్ చేసుకున్న తర్వాత ఆధార్ కార్డ్‌తో సెల్ఫీ తీసుకోవాలి. ఆపై సదరు ప్రయాణీకులు తమ బోర్డింగ్ పాస్‌ను క్యూఆర్ కోడ్ లేదా బార్ కోడ్‌తో స్కాన్ చేయాలి. ఈ ప్రాసెస్ పూర్తయిన తర్వాత విమానాశ్రయంలోకి ప్రవేశించేందుకు ప్రయాణీకులు ఈ-గేట్ వద్ద తమ బోర్డింగ్ పాస్‌లను స్కాన్ చేయాలి. అక్కడ ఏర్పాటు చేసిన ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ కెమెరాను చూడటం ద్వారా ప్రయాణీకుల వివరాలన్నీ తనిఖీ చేయబడతాయి. ఇతర చెక్‌పోస్టుల్లోకి ప్రవేశించేందుకు కూడా ఇదే పద్ధతి వర్తిస్తుంది. ఈకార్యక్రమంలో విమానాశ్రయ అధికారులు శిరీష్, ఎంఎల్‌సి తలశిల రఘురాం, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఖరీఫ్ ధాన్యం సేకరణ నిలిపేయండి

(ఆర్బీకె) ద్వారా ప్రభుత్వం కృష్ణాజిల్లాలో ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రారంభించింది. 5 లక్షల 6 వేల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించింది. అయితే ఫిబ్రవరి మొదటి వారానికే ఈ లక్ష్యం పూర్తయింది. అయితే ధాన్యం ఇంకా రైతుల వద్ద ఉండిపోయింది. సేకరణ నిలిపివేయడంతో రైతులు, రైతు సంఘం, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యాన ధాన్యం సేకరణ కొనసాగించాలని కోరుతూ ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఫలితం లేకపోవడంతో ఆందోళనలు నిర్వహించారు. ఈనేపథ్యంలో ప్రభుత్వం సేకరణ లక్ష్యాన్ని పెంచింది. శుక్రవారం నాటికి జిల్లాలో మొత్తం 6 లక్షల 10 వేల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం ఆర్‌బికెల ద్వారా సేకరించింది.

కొంత ఆఫ్‌లైన్లో...మరికొంత కుప్పల్లో...

ఫిబ్రవరిలో ధాన్యం సేకరణ నిలిచిపోయిన క్రమంలో ఆర్‌బికెల ద్వారా ఆఫ్‌లైన్లో సేకరించిన ధాన్యంలో కొంత ఇంకా ఆన్‌లైన్లో నమోదు కాలేదు. ట్రాక్టర్లు అందుబాటులో లేక కొన్ని ప్రాంతాల్లో కుప్ప నూర్పిళ్లు ఇంకా పూర్తికాలేదు. దీంతో రైతుల వద్ద ఇంకా 50 వేల టన్నుల ధాన్యం ఉండిపోయింది. ఈధాన్యం సేకరణపై ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

నాటక రంగానికి పూర్వ వైభవం

నివాళులర్పించారు. అనంతరం ముత్తవరపు సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన పుచ్చలపల్లి సుందరయ్య పురస్కార సభలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా నాట్యమండలి ద్వారా ప్రజలను చైతన్యపరుస్తూ గత 20 సంవత్సరాలుగా నాటక పోటీలు నిర్వహిస్తుండడం గొప్ప విషయమన్నారు. తమ్మారెడ్డి భరద్వాజకు పురస్కారం ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. కమ్యూనిజం గురించి మళ్లీ ఇప్పుడు అందరూ మాట్లాడుకునే రోజులు వచ్చాయన్నారు. ఇప్పుడు కారల్‌మార్క్ ఇజం నడుస్తోందని పేర్కొన్నారు. కమ్యూనిజంపై తీసిన సినిమాలు కూడా బాగా విజయాలు సాధించాయని తెలిపారు. ప్రారంభ సభకు ముందు నాటక రచయిత పరుచూరి వెంకటేశ్వరరావు, పి బాలజీ నాయక్ దర్శకత్వం వహించిన చైతన్య కళా స్రవంతి ఉక్కు నగరం విశాఖ వారి ఎస్-11 నాటికను, శార్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం బోరులంక శ్రీకాకుళం వారి కొత్త పరిమళం నాటికను ప్రదర్శించారు. అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య పురస్కారాన్ని సినీదర్శకులు తమ్మారెడ్డి భరద్వాజకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురస్కారం అందుకున్న తరువాత తనపై బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. ఖమ్మం క్యూర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ పోపూరి రవి మారుతి, కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, పిఎన్‌ఎం రాష్ట్ర కార్యదర్శి ఎస్ అనీల్, నాయకులు నూతలపాటి కాళిదాసు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత : జోగి

ప్రజాశక్తి-యంత్రాంగం

మహిళలతోపాటు అన్ని తరగతుల ప్రజల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. పలుచోట్ల ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాలు జరిగాయి. **బంటుమిల్లి :** బంటుమిల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా మూడో విడత నిధుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణశాఖామంత్రి జోగి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని పొదుపు సంఘాల మహిళలకు చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని బంటుమిల్లి, పెందూరు, నాగేశ్వరరావుపేట, మల్లేశ్వరం, కొర్లపాడు గ్రామాల్లో 295 స్వయం సహాయక సంఘాలకు రూ.2.50 కోట్లు, బంటుమిల్లి ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు. ఎమ్మార్వో సత్యనారాయణ ఎండిఓ స్వర్ణ భారతి, ఏపీఎం శ్రీనివాస్, గూడూరు జెడ్పీటీసీలు మలిశెట్టి వెంకటరమణ, వేముల సురేష్ వెంకట రంగబాబు, ఎంపీపీలు వెలివెల చినబాబు, సంగా మధుసూధనరావు, మండల ఉపాధ్యక్షులు ఒడిమి చిన్నారిబాబు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ సుజ్ఞానం కష్ణవేణి, బంటుమిల్లి ఏఎంసి చైర్మన్ కొల్లాటి బాలగంగాధరరావు, వైస్ చైర్మన్ పాలడుగు బాబూరావు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమాని శ్రీనివాసరావు, బంటుమిల్లి మండల పార్టీ కన్వీనర్ ఎం.రాజబాబు, మండల సచివాలయ కన్వీనర్ కొప్పర్తి సుబ్బారావు, బీసీ సెల్ మండల అధ్యక్షులు బొమ్మిడి నాగార్జున, ఎంపీడీవోలు స్వర్ణ భారతి, సుబ్బారావు, తాసిల్దార్లు సత్యనారాయణ, బీవీ ప్రసాద్, సర్పంచులు, కంచరం ప్రెసిడెంట్ చంద్రశేఖర్ బొర్రా రమేష్ దుసన పూడి అవుతారం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొల్లా లోకేష్ నాగేశ్వరావుపేట ఇంచార్జ్ యనుముల కొండ తదితరులు పాల్గొన్నారు. **మోపిదేవి:** మోపిదేవి మండల పరిధిలోని నాగాయతిప్ప గ్రామ సచివాలయం వద్ద మూడవ విడత ఆసరా లబ్ధి పొందిన మహిళలు జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సర్పంచ్ గరికిపాటి వెంకటేశ్వరరావు (బుల్లి) మాట్లాడారు. నాగాయతిప్ప గ్రామ సచివాలయ పరిధిలోని నాగాయతిప్ప గ్రామపంచాయతీలో 33 గ్రూపులకు గాను 396 మంది సభ్యులు రూ. 47,28,417 లబ్ధి పొందినట్లు వివో కళ్యాణి తెలిపారు. మోపిదేవి లంక గ్రామపంచాయతీ పరిధిలో 11 గ్రూపులకు 124 మంది సభ్యులు లబ్ధి పొందగా రూ. 11,71,657 రూపాయలు లబ్ధి పొందినట్లు పేర్కొన్నారు. ఏపీఎం శ్రీనివాసరావు, వైసిపి జిల్లా సంయుక్త కార్యదర్శి మోర్ల శ్రీనివాసరావు, బీసీ సెల్ మండల కన్వీనర్ రాజులపాటి నాగేశ్వరరావు, పాలకేంద్రం అధ్యక్షులు పుప్పాల సతీష్ బాబు (నాని), మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లింగం జగదీష్ కుమార్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు గరికపాటి వెంకటేశ్వరరావు, మాజీ అధ్యక్షులు దిడ్ల నారాయణరావు, గ్రామ ప్రముఖులు కోసూరు ప్రభు కుమార్, పరిశే వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **గుడివాడ :** గుడివాడ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో మూడో విడత ఆసరా పథక కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా జరిగింది. రూరల్ మండల పరిధిలోని 698డ్వాక్రా సంఘాలకు రూ.5.62కోట్ల ఆసరా చెక్కును అధికార యంత్రాంగంతో కలిసి వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్ ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి డ్వాక్రా మహిళలు క్షీరాభిషేకాలు నిర్వహించారు. ఎంపీపీ గద్దె పుష్పరాణి, జడ్పిటిసి గోళ్ళ రామకష్ణ , మండల వైసీపీ అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్ ,ఎంపీడీవో ఏవి రమణ, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, వైసిపి నాయకులు, అధికారులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు. **మొవ్వ :** మొవ్వ మండలం కూచిపూడి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళాపీఠంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కును పంపిణీ చేశారు. పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. మొవ్వ మండలంలో మూడో విడతగా 1140 డ్వాక్రా సంఘాల మహిళలకు రూ.10.21 కోట్లు రుణమాఫీ చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జి. సుధా ప్రవీణ్. ఏ. పిఎం సిహెచ్ ప్రధాన్ రావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు,ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, వైస్ ఎంపీపీ కందుల కోటేశ్వరరావు, ఎంపీటీసీలు ఉప్పలపాటి జ్యోతి, వెలగం రమణ, కూచిపూడి, పెదపూడి, పెడసనగల్లు సర్పంచులు, కష్ణాజిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు గోవినేని పెరుమాళ్ళు, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధ రాజు, పలువురు అధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు. **కోడూరు :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. శుక్రవారం కోడూరులో జరిగిన వైయస్సార్ ఆసరా (3వ విడత) పంపిణీలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. మండల పరిధిలోని1,006 డ్వాక్రా సంఘ సభ్యులకు10.46 కోట్ల చెక్కును లబ్ధిదారులకు అందించారు. దివి మార్కెటింగ్ యాడ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, మాజీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు, కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్న. షైని, కోడూరు మండలం జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి పాల్గొన్నారు.


కోడూరులో


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి జోగి

పోలీసు శాఖలో కారుణ్య నియామకాలు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తిస్తూ ప్రమాదాలు, అనారోగ్య సమస్యలు, ఇతరత్రా కారణాల దృష్ట్యా విధుల్లో ప్రాణాలు కోల్పోయిన 17 మంది హోంగార్డుల కుటుంబ సభ్యులకు కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలను జిల్లా ఎస్పీ పి.జాషువా అందచేశారు. స్థానిక పోలీసు కార్యాలయంలోని స్పందన సమావేశ మందిరంలో శుక్రవారం వారిని ఉద్దేశించి



మాట్లాడుతూ మీరంతా పోలీస్ కుటుంబ సభ్యులేనన్నారు. నూతనంగా పోలీస్ శాఖలోకి అడుగుపెడుతున్న అందరికీ ప్రత్యేక ఆహ్వానమన్నారు. పోలీస్ యూనిఫామ్ ఆత్మగౌరవం, ప్రతిష్టను పెంపొందించేలా విధి నిర్వహణ ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వెంకట రామాంజనేయులు, ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్ వి డి ప్రసాద్, డీఎస్పీలు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

బాపులపాడు గ్రామం హనుమాన్ నగర్‌కు చెందిన కోయారపాలేపు జ్యోతి ఏలూరు సి.అర్ రెడ్డి కాలేజ్‌లో బి.కాం రెండో సంవత్సరం చదువుతూ వారి ఆర్థిక పరిస్థితి బాగోలేనందున ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉంది. నిస్సహాయ పరిస్థితుల్లో గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ ఫోన్‌కి ఆ విద్యార్థి సమస్యను వివరిస్తూ మెసేజ్ పెట్టడంతో వెంటనే ఆయన స్పందించారు. వైసిపి నాయకుల ద్వారా నగదును అందించే ఏర్పాటుచేశారు.

డాక్టర్ రామలింగ శాస్త్రికి ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి - మొవ్వ

శ్రీ సిద్దేంద్రయోగి కూచిపూడి కళాపీఠం ప్రధానాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2020 ప్రతిభా పురస్కారం అందుకున్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని తెలుగు విశ్వవిద్యాలయ ఆవరణలో గల డాక్టర్ ఎన్టీఆర్ కళా మందిరంలో 2020 ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ముఖ్య అతిధిగా హాజరై డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రికి ప్రతిభా పురస్కారం ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు తంగెడ కిషన్‌రావు అధ్యక్షత వహించారు. 2020 ప్రతభా పురస్కారం అందుకున్న కళాపీఠం ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రికి శ్రీ బాలాత్రిపురసుందరి గ్రంథాలయ పాలకులు వై వి ఫణికుమార్, కళాపీఠం వైస్ ప్రిన్సిపాల్ చింతా రవిబాలకష్ణ లతో పాటు పలువురు కళాకారులు, ప్రముఖులు అభినందనలు తెలిపారు.

జాతీయస్థాయిలోనూ క్రీడాకారులు రాణించాలి : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ

క్రీడల్లో అర్జున అవార్డులు సాధించిన దివి తాలూకా వాసులు పిచ్చయ్య ఈశ్వరరావు స్ఫూర్తితో యువత జాతీయ క్రీడాకారుల స్థాయికి ఎదగాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ కోరారు. అవనిగడ్డలో గాంధీ క్షేత్రంలో గ్రామీణ యువజన వికాస సమితి గాజుల శ్రీ సాయి చరణ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా రెండు రోజులపాటు నిర్వహించిన ఓపెన్ షటిల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. వాటర్ గేమ్స్‌లో జాతీయ పథకం సాధించిన నాగిడి గాయత్రిని నేటి బాలలు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. చదువులకు నిలయమైన దివిసీమ వ్యాయామ ఉపాధ్యాయులకు కూడా పుట్టినిల్లు కావడం గర్వకారణమన్నారు. క్రీడాభివృద్ధికి దివిసీమ పిఇటిలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. నాగాయలంకలో తన హయాంలో ఏర్పాటు చేసిన వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొంది జాతీయస్థాయి పతకం పొందిన గాయత్రిని అభినందించారు. గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రావు పర్యవేక్షించారు. అవనిగడ్డ జట్టు క్రీడాకారులు ఫణి, రవి విన్నర్స్‌గా నిలిచారు. రన్నర్స్‌గా చల్లపల్లి క్రీడాకారులు కృష్ణతేజ, సుభాష్‌లకు బుద్ధ ప్రసాదు చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు. అవనిగడ్డకు చెందిన సుధీర్ వర్మ మూడో స్థానం, ఎ.సుబ్రహ్మణ్యం నాలుగో స్థానంలో నిలిచారు. గవర్నమెంట్ బెస్ట్ ప్లేయర్‌గా ఎస్.లోకేష్, బెస్ట్ డిపెండర్‌గా ఎదురుమొండికి చెందిన మరియరాజు, బెస్ట్ అమేజింగ్ ప్లేయర్‌గా చల్లపల్లికి చెందిన ఎ.సాయిరాం సుహాన్, బెస్ట్ వెటర్న్ ప్లేయర్గా మోపిదేవి మాజీ సర్పంచ్ రావి నాగేశ్వరరావు, బెస్ట్ ఎటాకర్‌గా చల్లపల్లికి చెందిన సుభాష్‌లు బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, కర్ర సుధాకర్, బండే రాఘవ, యలవర్తి చిన్న, బర్మా శ్రీనివాసరావు, బచ్చు రఘునాథ్ పాల్గొన్నారు. యర్రంశెట్టి సుబ్బారావు, గుడివాక నరహరి పోటీలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అశ్వరావు పాలెం సర్పంచ్ పి.లంకమ్మ ప్రసాద్ కూడా పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు సర్వం సిద్ధం

కృష్ణా డిఇఒ తహేరా సుల్తానా

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా)

జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కృష్ణాజిల్లా విద్యాశాఖ అధికారి తహెరా సుల్తానా తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జిల్లాలో 391 ఉన్నత పాఠశాలలకు చెందిన మొత్తం 22,436 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని, వీరిలో 12,048 మంది బాలురు, 10,388 మంది బాలికలు ఉన్నారని చెప్పారు. వీరిలో 19,935 మంది రెగ్యులర్, 2,501 మంది ప్రయివేట్ అభ్యర్థులు, జిల్లా వ్యాప్తంగా 143 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 143 మంది చీఫ్ సూపరింటెండెర్లు, 143 మంది డిపార్టుమెంటల్ అధికారులను నియమించామని తెలిపారు. ఈనెల 3 నుంచి 18వ తేదీ వరకూ పదో తరగతి. పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షల మెటీరియల్ రవాణాకు 10 రూట్లు ఏర్పాటు చేసి 10 మంది రూట్ అధికారులు మరో 10 మంది అదనపు రూట్ అధికారులను నియమించామన్నారు. గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి మాల్ ప్రాక్టీస్, మాస్ కాపింగ్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు డిఈవో తెలిపారు. జిల్లాలో 4 హైరిస్క్ పరీక్ష కేంద్రాలుగా గుర్తించినట్లు తెలిపారు , వాటిలో గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు, బంటుమిల్లి మండలం పెదతుమ్మిడి, ఘంటసాల మండలం శ్రీకాకుళం, కంకిపాడు మండలం పునాదిపాడు జడ్ పి పాటశాల లు ఉన్నాయన్నారు. వీటిలో సిసి కెమోరాలు ఏర్పాట్లు చేసి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 5 ఫ్లయింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డీఈవో కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. చరవాణి : 9848530928, 9848232601, 9966753718 అందుబాటులో ఉంటుందన్నారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ డెవిడ్ రాజు , పాల్గొన్నారు.



కంప్యూటర్ ల్యాబ్‌తో ఎంతో ఉపయోగం

యూనియన్ బ్యాంక్ మేనేజర్ సుమన్

ప్రజాశక్తి-ఉయ్యూరు

సాఫ్ట్వేర్ రంగంలో నూతన కోర్సులు అభ్యసించి మెండుగా ఉన్న ఉద్యోగాలు పొందొచ్చునని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ఎం.సుమన్ సూచించారు. ఉయ్యూరు మండలం కలువపాములలోని శ్రీజ్యోతి పాలిటెక్నిక్ కళాశాలలో నూతన సిలబస్‌కు అనుగుణంగా రూ. 20లక్షలతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం డిమాండ్ ఉన్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, బిగ్ డేటా కోర్సుల బోధన, శిక్షణకు ఉపయోగపడేలా తన కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుచేయడం విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమన్నారు. కంప్యూటర్ రంగంలో ఉద్యోగ అవకాశాలు అపారంగా ఉన్న పరిస్థితుల్లో విద్యార్థినీ, విద్యార్థులు ల్యాబ్ ద్వారా నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. మారుతున్న ఇంజనీరిం గ్, టెక్నాలజీ సిలబస్ అధ్యయానికై విద్యార్థినీ విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ, నాణ్యమైన విద్యాబోధనకు ప్రాధాన్యతనిస్తున్నామని కళాశాల కరస్పాండెంట్ ఎన్వీ ర మణ తెలిపారు. విద్యార్థులకు నూతన విద్యాబోధనను ప్రిన్సిపాల్ పి. వంశీకష్ణ తెలి యజేశారు. వార్షిక, ఈసెట్ పరీక్షల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు నగదు బహుమ తి. ప్రశంసా పత్రాలు అందజేశారు.



సర్టిఫికెట్లు అందజేస్తున్న కళాశాల ప్రతినిధులు

బిగాస్ సి 12ఐ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఎలక్ట్రిక్ స్కూటర్ బ్రాండ్ బిగాస్ కొత్త ప్రొడక్ట్ 'సి 12ఐ' స్కూటర్‌ని విడుదల చేసింది.



కరెన్సీ నగర్‌లోని హితిక మోటార్స్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురెంద్ర ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వాహనాలలో అగ్రగామిగా ఉన్న బిగాస్ నూతన వాహనాలను విడుదల చేయడం పట్ల షోరూం నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. హితికా మోటార్స్ మేనేజింగ్ పార్టనర్ హర్ష వర్ధన్ మాట్లాడుతూ డిజైన్ పరంగా అత్యంత ప్రత్యేకమైన స్కూటర్లలో అగ్రగామిగా వుందన్నారు. సి 12ఐ మాక్స్ 143 కిలోమీటర్ల ఎఆర్ఎఐ సర్టిఫైడ్ శ్రేణి కలిగి ఉందన్నారు. ఇది రోజువారీ ప్రయాణాలు, వాణిజ్య ప్రయోజనాల కొరకు కూడా ఉపయోగించవచ్చన్నారు. ఫైనాన్స్ సౌకర్యం, ఎక్స్ఛేంజ్ ఆప్షన్ ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హితిక మోటార్స్ సీఈఓ పి.హారిక, పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

2న నగరంలో అహింస రన్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆరగనైజేషన్ - అథ్లెటిక్ అసోసియేషన్ సహకారంతో ఈ నెల 2వ తేదీన నగరంలో అహింస రన్ నిర్వహించనున్నట్లు జీతో విజయవాడ చాప్టర్ చైర్మన్ అశోక్ గోలేచ అన్నారు. రన్‌కు సంబంధించిన పోస్టర్‌ని శుక్రవారం ఓ హోటల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రన్ మూడు కేటగరీలుగా 2వ తేదీ ఉదయం 5.30 గంటలకు ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో రన్ ప్రారంభమవుతుందని తెలిపారు. రన్‌లో ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు పి.టి.ఉష పాల్గొంటారని తెలిపారు. రన్‌లో విజేతలకు రూ.2 లక్షలు ప్రైజ్ మనీ అందజేస్తామన్నారు.



బజాజ్ పల్సర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: బజాజ్ పల్సర్ ఎన్ఎస్ 160, ఎన్ఎస్ 200 సిసిలో అధునాతమైన వెర్షన్‌ను బెంజ్‌సర్కిల్ వద్ద గల వరుణ్ బజాజ్ షోరూం వద్ద శుక్రవారం ఆవిష్కరించారు. వాహనాలను వరుణ్ బజాజ్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ పి.వి.సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూర్తి సరికొత్త పల్సర్ ఆధునిక డ్యూయల్ సౌకర్యవంతమైన రైడ్ కొరకు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బజాజ్ ఆటో ఏరియా సేల్స్ మేనేజర్ మొహమ్మద్ బాష పాల్గొన్నారు.



సర్‌ఐజాక్ న్యూటన్ వర్ధంతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: జెవివి ఆధ్వర్యంలో భౌతిక గణిత ఖగోళతత్వ శాస్త్రవేత్త ఐజాక్ న్యూటన్ 296వ వర్ధంతి నాగార్జున ఇంగ్లీషు మీడియం స్కూల్లో జెవివి కొండపల్లి శాఖ అధ్యక్షులు ఎస్‌కె సర్దార్ సాహెబ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జెవివి జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు మాట్లాడుతూ న్యూటన్ ప్రకృతి సిద్ధమైన తత్వశాస్త్రం సైన్సుగా పరిమానం చెందిన అంశంపై న్యూటన్ ఎనలేని కృషి చేశారన్నారు. జెవివి కొండపల్లి శాఖ కార్యదర్శి ఎస్ నాగరాజు మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్ర రంగం మీదకు ఐన్‌స్టీన్ వచ్చే వరకు మూడు దశాబ్దాల పాటు శాస్త్ర సామ్రాజ్యాన్ని ఏలినవాడు న్యూటన్ అని కొనియాడారు.



భారీ వర్షం:ఆందోళనలో రైతలు


వత్సవాయిలో మిర్చిపై పరదాలు


కంచికచర్లలో నేలకొరిగిన కటౌట్

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల మండలంలో శుక్రవారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులు బలంగా వీయడంతో పలుచోట్ల చెట్లు నేలకొరిగాయి. డ్రైన్‌లలో నీరు పారుదల కాక రోడ్లపైకి చేరింది. మండల పరిధిలో సాగు చేసిన మునగతోటలు వాలి కాయలు రాలిపోవడమే కాకుండా మునగకాయలకు మంగు సోకినట్లు రైతులు వాపోయారు. కల్లాల్లో ఆరబోసిన మిర్చి పంట తడవకుండా రైతులు హడావుడిగా పట్టాలు కప్పారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారి పక్కన ఓ ప్రజాప్రతినిధి పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన 40 అడుగుల భారీ కటౌట్ ఈదురుగాలులకు పడిపోయింది. ఈ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. కంచికచర్లలో డ్రైన్‌లలో నీరు పారుదల కాక నెహ్రూ విగ్రహం వద్ద ప్రధాన రహదారిపై మూడు అడుగుల మేర నీరు ప్రవహించింది. **ప్రజాశక్తి-వత్సవాయి:** కన్నెవీడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ వర్షంతో నిండిపోయింది. వర్షపు నీటితో విద్యార్థులు పలు ఇబ్బందులు గురయ్యారు.

పిడుగుపాటుకు ఒకరు మృతి

కంభంపాడు గ్రామంలో పిడుగుపాటుకు మహిళా కూలీ మృతిచెందింది. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం అన్నవరం గ్రామానికి చెందిన సైదమ్మ తెలంగాణ రాష్ట్రం నుండి మిరపకాయలు కోయటానికి వచ్చింది. రోజువారీగా మిరపకాయలు కోస్తుండగా ఒకసారి వాతావరణ చల్లబడి ఉరుములు మెరుపులతో వర్షంతో పాటు పిడుగు పడింది. దీంతో సైదమ్మ అక్కడికక్కడే మృతిచెందింది. **ప్రజాశక్తి-తిరువూరు:** ఈదురు గాలుల, ఉరుములు, మెరు పులతో వర్షం సష్టించిన బీభత్సానికి తిరువూరు మండలంలో విద్యుత్ స్తంభాలు, చెట్లు నెలకొరిగాయి. ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. దీనితో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మామిడి కాయలు నేలరాలడంతో రైతులు లబోదిబోమంటున్నారు.

వైభవంగా శ్రీ నగరాల సీతారామస్వామి రథోత్సవం



ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీరామనవమి సందర్భంగా కొత్తపేటలోని శ్రీ నగరాల సీతారామ స్వామి వారి దేవస్థానంలో శ్రీ సీతారామ స్వామి రథోత్సవం శుక్రవారం సాయంత్రం కొత్తపేట పురవీధుల్లో వైభవంగా జరిగింది. జనసేన విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు తదితర ప్రముఖులు రథోత్సవంలో పాల్గొన్నారు. శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రథోత్సవంలో పెద్ద సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు (పిసి), గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు మరుపిళ్ల సత్యనారాయణ, బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, బంక హనుమంతరావు, తమ్మిన సూర్యకుమారి, పనుకు రమ, ఈది ఎల్లా రాజారావు, పోతిన వెంకట ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్: 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు ఆర్‌సిఎం స్కూల్ వెనుక భాగం జోడుబొమ్మలకు సంబంధించిన రోడ్డుకు రూ.12 లక్షలు కావడంతో శుక్రవారం పనులను కార్పొరేటర్ బోయి సత్యబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నగరానికి రావాల్సిన రూ.500 కోట్లు నిధులు, గ్రాంట్లు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవటం వల్ల నగరంలో అభివృద్ధి పనులు కుంటుపడ్డాయన్నారు. నగరం అభివృద్ధి చెందాలన్నా, ప్రజల మీద భారాలు పడకుండా ఉండాలన్నా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని కోరారు.



దుర్గగుడిలో రాముడి పట్టాభిషేకం

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి మహామండపం ఏడో అంతస్తు ధర్మపదం వేదిక వద్ద శుక్రవారం శ్రీ రాముల వారి పట్టాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, కార్యనిర్వహణాధికారి దర్బముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, బుద్ధా రాంబాబు, బచ్చు మాధవీ కష్ణ పాల్గొన్నారు. దుర్గమ్మను టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాలరెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) తరుపున ఎమ్మెల్సీ రామగోపాలరెడ్డి, ఆయన బందానికి విజయవాడ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ లింగమనేని శివరామ ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్, జిల్లా టిడిపి వాణిజ్య విభాగ అధ్యక్షులు రాజు సోలంకి, పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అద్యక్షులు ఆర్. మాధవ తదితరులు స్వాగతం పలికారు. అలాగే సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామసుబ్రహ్మణ్యన్ దంపతులు దుర్గమ్మను దర్శించుకున్నారు.



'బార్' నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 27న జరిగిన బెజవాడ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. బార్ అసోసియేషన్ హాలులో చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ డిపి రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కెబి సుందర్, ఉపాధ్యక్షులుగా పుప్పాల శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ జన్ను శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ నరహరిశెట్టి జ్యోతి లైబ్రేరియన్ సెక్రటరీ ఆకుల పాండురంగ విటల్ , కోశాధికారి బత్తుల వెంకటేశ్వర్లు , లేడీస్ సెక్రటరీ పెనుమాల జయలక్ష్మి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా పగడాల ఆంజనేయులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా సుందర్ మాట్లాడుతూ బెజవాడ బార్ అసోసియేషన్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి నూతన కమిటీ కృషి చేస్తుందన్నారు.





రేపు ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-వన్‌టౌన్: రంజాన్ మాసం సందర్భంగా ఈ నెల 2వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు విద్యాధరపురంలోని ఈద్గహ్ (షాదీఖానా) గ్రౌండ్స్‌లో ఇఫ్తార్ విందును భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు పశ్చిమ నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు ఎంఎస్. బేగ్ చెప్పారు. శుక్రవారం టిడిపి పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి సయ్యద్ కరిముల్లా, ఎండి అఖలాక్, గాలిబ్ షహిద్, బడేషా, ఇస్మాయిల్, షేక్ సుభాని, సాదిక్ అలీ, రెజాల్లాహ్, అజీజ్, సుభాని పాల్గొన్నారు.

ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక 53వ డివిజన్ కొత్తపేట చేపల మార్కెట్ వద్ద శుక్రవారం 37, 52, 53వ డివిజన్లలోని స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు వైఎస్ఆర్ ఆసరా పథకం కింద మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ 280 స్వయం సహాయక సంఘాల్లోని 2,800 మందికి రూ.2.87,22,336 విలువైన చెక్కును అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు మండేపూడి చటర్జీ, మహదేవ్ అప్పాజీ, 52వ డివిజన్ ఇన్‌ఛార్జి తంగేళ్ల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు బీమా చెల్లింపు అభినందనీయం

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాష్ట్రంలోని న్యాయవాదులకు భీమా పాలసీ మూడో వంతు ప్రీమియం ప్రభుత్వం చెల్లించే విధంగా సిఎం జగన్ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని వైసిపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. న్యాయవాదుల భీమా నిమిత్తం ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు.